నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 08, మార్చి 2023 16 పేజీలు






## అభ్యాస దీపికలతో ఉత్తీర్ణత పదిలం

2లో...




# మహిళలకు.. శుభవార్త

- నేటి నుంచి ఆరోగ్య మహిళా
- మోడల్‌గా జిల్లాలో ఆరు పిహెచ్‌సిల ఎంపిక
- 8 రకాల జబ్బులకు ఉచిత వైద్యం
- ప్రత్యేక మహిళా సిబ్బంది నియామకం
- అంతరాత్జీయ మహిళా దినోత్సవ కానుక



2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి
నల్లగొండ
నేడు అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఓ శుభవార్త చెప్పనుంది. 'ఆరోగ్య మహిళ' కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. ఇందుకుగాను ప్రయోగాత్మకంగా జిల్లాలో కేంద్రాల్లో ఈనెల 8 వ తేదీన ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. మహిళా వైద్యాధికారులు, మహిళా వైద్యారోగ్య శాఖ సిబ్బంది సేవలు అందుబాటులో ఉన్న పీహెచ్‌సీలు, బస్తీ దవాఖానాలను తొలివిడతగా ఎంపిక చేశారు. ఇందులో భాగంగా నల్లగొండ నియోజకవర్గ పరిధిలోని




# అంబరాన్నంటిన హోలీ సంబురాలు

డిజె పాటలు, నృత్యాలు తీన్మార్ డప్పులతో హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. ప్రజలందరూ ఒక చోటుకు చేరి వయో బేధం లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జరిగిన వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించిన విజయాలకు గుర్తుగా ఇలాంటి పండుగలు చేసుకుంటారన్నారు. వసంత రుతువు ఆరంభంతో ఆహ్లాదకరమైన ప్రకృతి వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. కొత్త చిగుళ్లు వేసి ప్రకృతి రమణీయంగా మారుతుందని, కోయిల రాగాలతో ప్రకృతి పరవశించిపోతుందన్నారు. ఈ అద్భుతమైన ప్రకృతిని ప్రసాదించే వాతావరణంలో అందరూ సేద తీరాలని



వివరాలు లోపలి పేజీల్లో...

## ఘోర రోడ్డు ప్రమాదం



2లో...

- ఇరువురు మృతి
- మరో ఇద్దరికి గాయాలు
- దామరచర్ల మండలంలోని కొండ్రపోల్ గ్రామ శివారులో ఘటన

దామరచర్ల మార్చి 7 ప్రభాతవార్త
హోళీ పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపేందుకు ఉత్సాహంగా బయలు దేరిన ఒక కూలీ కుటుంబాన్ని వెంటాడిన విధి రోడ్డు ప్రమాదరూపంలో భార్యను, కూతురిని పొట్టన పెట్టుకోగా తాను, కుమారుడు గాయాలతో ఆస్పత్రి పాలైన దురదృష్టకర సంఘటన దామరచర్ల మండలంలోని




16లో..

## పురుషులతో సమానంగా సేవ చేయాలన్నదే లక్ష్యం

నల్లగొండ జిల్లా సూపరింటెండెంట్ కె. అపూర్వరావు

# మహిళలకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి..)

మాన్యంచెల్క పిహెచ్‌సి, మునుగోడు నియోజకవర్గ పరిధిలోని మర్రిగూడ, నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని కట్టంగూర్, మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి, నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని డిండి ప్రాథమిక వైద్య ఆరోగ్యకేంద్రాలను ఎంపిక చేశారు. ఆ తర్వాత కమక్రమంగా అన్ని ప్రాంతాలకు ఈ కార్యక్రమాన్ని విస్తరించనున్నారు. ప్రత్యేకంగా మహిళలకు ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. క్యాన్సర్ నిర్ధారణ, ఇతర డయాగ్నోస్టిక్ పరీక్షలతో పాటు మహిళల అనారోగ్య సమస్యలకు సంబంధించిన కీలకమైన ఎనిమిది రకాల వైద్య సేవలను ఈ కార్యక్రమం ద్వారా అందించేలా చర్యలు తీసుకోనున్నారు. అవసరం అయిన వారికి సూపర్ స్పెషాలిటీ వైద్యం సైతం అందించడం జరుగుతుందని మంత్రి హరీష్‌రావు వెల్లడించిన విషయం విదితమే. మహిళళకు ప్రతి మంగళవారం ఎంపిక చేసిన కేంద్రాలలో ప్రత్యేకంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారికి వైద్య సేవలు అందించేలా కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమం కింద మహిళలకు 8 రకాల ఆరోగ్య సమస్యలకు ఈ స్కీం ద్వారా చికిత్స అందించనున్నారు. మధుమేహం, రక్తపోటు, రక్తహీనత, ఇతర సాధారణ పరీక్షలు, ఓరల్, సర్వైకల్, రొమ్ము క్యాన్సర్ల స్క్రీనింగ్.. కూడా చేయనున్నారు. థైరాయిడ్ పరీక్ష, సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించడం. అయోడిన్ సమస్య, ఫోలిక్ యాసిడ్, ఐరన్ లోపంతో పాటు, విటమిన్ బీ12, విటమిన్ డి పరీక్షలు చేసి చికిత్స అందించనున్నారు. అంతేకాదు వీటికి అవసరమైన మందులు కూడా అందజేస్తారు. మూత్రకోశ సంబంధిత ఇన్ఫెక్షన్లు, పెల్విక్ ఇన్ఫ్లమేటరీ వ్యాధుల పరీక్షలు నిర్వహిస్తారు. ఇక మోనోపాజ్ దశకు సంబంధించి పరీక్షల అనంతరం అవసరమైన వారికి హార్మోన్ రీప్లేస్మెంట్ థెరపీ చేయడంతోపాటు కౌన్సిలింగ్‌తో అవగాహన కలిగిస్తారు. నెలసరి సమస్యలపై పరీక్షలు చేసి వైద్యం అందిస్తారు. సంతాన సమస్యలపై ప్రత్యేకంగా పరీక్షలు చేసి అవగాహన కలిగించడం, అవసరమైనవారికి ఆల్ట్రాసౌండ్ పరీక్షలు కూడా నిర్వహించనున్నారు. సెక్స్ సంబంధిత అంటువ్యాధుల పరీక్షలు చేసి వాటిపై మహిళలకు అవగాహన కలిగిస్తారు. అవసరమైన వారికి వైద్యం కూడా అందివ్వనున్నారు. బరువు నియంత్రణ, యోగా, వ్యాయామం వంటివాటిపై కూడా ఈ పథకం కింద అవగాహన కలిగిస్తారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద ఈ పరీక్షలు అన్నీ ఉచితంగానే చేస్తారు. వీరిపై ప్రత్యేక యాప్ ద్వారా మానిటరింగ్ ఉంటుంది. తీవ్రతర సమస్యలు ఉన్నవారిని రెఫరల్ సెంటర్లు, ప్రభుత్వ పెద్దాసుపత్రులకు పంపుతారు. సంబంధిత మహిళకు పూర్తిగా నయం అయ్యే దాకా వైద్య సేవలు అందించనున్నారు. రిఫరల్ ఆసుపత్రుల్లో మహిళలకు సేవలు పొందేందుకు వీలుగా ప్రత్యేక హెల్ప్‌డెస్క్ లు ఉంటాయి. ఈ ప్రత్యేక సేవల గురించి మహిళా సంఘాలు, మెప్మా సిబ్బందికి అవగాహన కల్పించనున్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

కూతురు ప్రశాంతి (11), కుమారుడు అఖిల్‌తోకలిసి వెళుతుండగా కొండ్రపోల్ శివా రులో నార్కట్‌పల్లి- అద్దంకి రహదారిపై ఆంధ్రా వైపు వెళుతున్న టిఎస్ 29టి 5697 నెంబర్‌గల లారీ వారి బైక్ ను బలంగా ఢీ కొట్టడంతో వెనుక వైపు కూర్చున్న ఆదిలక్ష్మి, ప్రశాంత్‌లు రోడ్డుపై ఎగిరిపడగా అదే వేగంతో లారీ వారి శరీర భాగాలను ఛిద్రం చేస్తూ దూసుకుపోవడంతో అక్క డికక్కడే మృత్యువాత పడ్డారు. తీవ్రంగా గాయపడిన అంకమరావు, అఖిల్‌లను చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అతివేగంగా, అజాగ్రత్తగా నడిపిన లారీ, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని కేసు న మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వాడపల్లి ఎస్ఐ మా మిడి రవికుమార్ తెలిపారు. పండగపూట జరిగిన ఈ దుర్ఘటనతో గ్రామంలో విషాదం అలుముకుంది.

# వానకొండయ్య లక్ష్మీనరసింహస్వామివారి కళ్యాణంలో పాల్గొన్న మంత్రి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :





జనగామ జిల్లా దేవరుప్పుల మండలం వానకొండయ్య లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణంలో రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జిల్లా కలెక్టర్ సి హెచ్. శివలింగయ్య హాజరయ్యారు. ముందుగా మంత్రి దయాకర్‌రావు కోలాటం ఆడుతూ, చిడతలు వాయిస్తు డప్పుకొడుతూ ఉత్సాహం నింపారు. ఈసందర్భంగా దేవాలయ పూజారులు పూర్ణకుంభస్వాగతం పలుకగా, స్వామివారికి మంత్రి దయాకర్‌రావు పట్టువస్త్రాలు, తలంబ్రాలను స్వామివారికి సమర్పించారు. అనంతరం వానకొండయ్య లక్ష్మీనరసింహస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికి హోలీపండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. వానకొండయ్య జాతరకు మంచి ప్రాశస్త్యం ఉందని, ఈ ప్రాంతం చారిత్రాత్మకమైనదని, హోలీపండుగ నాడు ప్రారంభమై ఉగాదివరకు జరిగే జాతర అని, లక్ష్మీ నరసింహస్వామి వారి మహిమాన్వితులు వారి ఆశీస్సులతో ఎమ్మెల్యే, మంత్రి అయ్యానని, సీఎం కేసీఆర్ నేతృత్వంలో మన ప్రాంతంలో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే భక్తుల సౌలభ్యంకోసం ఘాట్‌రోడ్డు నిర్మించాం అని, పాలకుర్తి నియోజకవర్గాన్ని నభూతో నభవిష్యత్ అనేలా అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిదులు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# అభ్యాస దీపికలతో ఉత్తీర్ణత 'పది'లం

## జిల్లాలో 489 ఉన్నత పాఠశాలలు



శాలిగౌరారం, మార్చి 7 ప్రభాతవార్త

మరో నెల రోజులకు ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షలలో పది గ్రేడ్‌తో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ప్రభుత్వం సంకల్పించింది. ఇప్పటికే మారిన ప్రశ్నాపత్రాల సరళిని వివరించి ఉపాధ్యాయులతో అవగాహన కల్పించింది. డిసెంబర్ నెలాఖరు కల్లా సిలబస్ పూర్తి చేయించింది. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుంది. ఈ ప్రత్యేక తరగతులకు విద్యార్థుల హాజరు తప్పనిసరి చేసింది. హాజరును నిత్యం అనుశీలన చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించింది. విద్యార్థులు ఆకలితో ఇబ్బందులు పడవద్దని ప్రభుత్వం డిసెంబర్ 15 నుండి రోజుకు రూ. 15 చొప్పున మంజూరు చేసి ఉపాహారం అందించాలని ఆదేశించింది. దీంతో అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అల్పాహారం అందిస్తుంది. తొలి విడత ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించిన ప్రభుత్వం మరోసారి ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించాలని నిశ్చయించింది. తొలి ప్రాధాన్యతగా పదికి పది క్రమానుగత శ్రేణి సంపాదించడం, రెండో ప్రాధాన్యంగా ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను దత్తత తీసుకుని దగ్గరుండి చదివించడంతో పాటు ప్రతి రోజు విద్యార్థుల తల్లిదండ్రులతో చరవాణి ద్వారా లేదా నేరుగా మాట్లాడాలని ఉపాధ్యాయులకు సూచించింది. పాఠ్యాంశాల పట్ల విద్యార్థికి మరింత పట్టు సంపాదించేందుకు ప్రభుత్వం విషయ నిపుణులతో సమావేశం నిర్వహించి అభ్యాస దీపికలు రూపొందించింది. పబ్లిక్ పరీక్షలను గమనంలోకి తీసుకుని ప్రశ్నాపత్రం నమూనా ఆధారంగా ఎలాంటి ప్రశ్నలుంటాయో పరిగణనలోకి తీసుకుని ప్రశ్నలకు సమాధానాలు రూపొందించి పుస్తక రూపం కల్పించారు. తొలి విడత ప్రీ పబ్లిక్ పరీక్షలు ముగిసిన క్రమంలో విద్యార్థులకు వాటిని అందించారు. డిసెంబర్ 4వ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల తల్లి దండ్రులతో సమావేశం నిర్వహించి నెల రోజుల్లో జరగనున్న వార్షిక పరీక్షల దృష్ట్యా పిల్లలను బంధువుల ఇళ్లకు, వ్యవసాయ పనులకు పంపకుండా ప్రతి రోజు తరగతులకు క్రమం తప్పకుండా పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. క్రమంతప్పకుండా ఉదయం, సాయంత్రం క్లాస్‌లకు కూడా పంపాలని తెలి పారు. మారుమూల ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థుల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు.

### చాలా బాగున్నాయి: బోయి ప్రసన్న, 10వ తరగతి విద్యార్థిని, వల్లాల మోడల్ స్కూల్



ఇప్పటికే ప్రత్యేక తరగతులు జరుగుతున్నాయి. ప్రభుత్వం అందించిన అభ్యాస దీపికలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. 11 పేపర్లను కుదించిన క్రమంలో ఉపాధ్యాయులు ఇప్పటికే అవగాహన కల్పించారు. అభ్యాస దీపికల్లో మరింత సమాచారాన్ని కలిగి ఉన్నాయి. పదికి పది గ్రేడ్ సాధించి తీరుతామన్న నమ్మకం కల్పించారు.

# అనాధలుగా ఉన్న క్రీడామైదానాలు

## నాటిన మొక్కలకు రక్షణ కరువు

## లక్షలు వెచ్చించినా ప్రయోజనం లేదు

## 'క్రీడా'కారులకు ఉపయోగంలేని మైదానాలు

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:



గతంలో ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రీడామైదానాలు ఇప్పుడు గ్రామీణ క్రీడలకు ఉపయోగం లేకుండా నిరుపయోగంగా మైదానాలు దర్శనమిస్తున్నాయి. కారణం ఉపాధిహామి పథకం ద్వారా చేపడుతున్న ఈ క్రీడామైదానాలను పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలంటే సర్పంచ్‌లు ముందుకు రాని పరిస్థితి. లక్షల్లో ఖర్చుపెట్టి క్రీడామైదానాలు ప్రభుత్వ జీవో ప్రకారం చేపడితే సకాలంలో బిల్లులు రాక తెచ్చిన అప్పులు తీర్చలేమంటూ ఆందోళనతో ముందుకు వచ్చి మైదాన నిర్మాణ పనులను చేపట్టడంలేదని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే మహబూబాబాద్ మండలంలోని కొత్త, పాత గ్రామపంచాయతీలు మొత్తం 41ఉండగా అందులో 20మాత్రమే కొంత్త క్రీడామైదానాలు పూర్తికాగా మరికొన్ని పూర్తికావాల్సి ఉన్నాయి. ఇప్పటికే పనులు చేపట్టని 6క్రీడామైదానాలు ఉండగా పూర్తిచేసిన పనులకు సంవత్సరాలు గడిచినా బిల్లులు రాకపోవడంతో మిగతా గ్రామాల సర్పంచ్‌లు క్రీడామైదానాలను నిర్మాణం చేద్దామంటే భయపడుతున్నారు. అయితే కొన్ని క్రీడామైదానాలలో ఆగమేఘాల మీద నామకరణ బోర్డులు, మైదానం చుట్టూ రకరకాల మొక్కలు, మట్టితో చదునుచేసి ప్రజాప్రతినిధులచే ప్రారంభోత్సవాలు చేపట్టారు. ఇప్పుడు ఆ క్రీడామైదానాలలో నాటిన మొక్కలకు రక్షణ లేక పూర్తిగా ఎండిపోయాయి. ప్రభుత్వం లక్షల్లో ఖర్చుచేసి మైదానాలను పచ్చదనంగా తీర్చిదిద్దాలని ఆదేశాలు ఉన్నప్పటికీ నాటిన మొక్కలనే కాపాడలేక పోతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి క్రీడామైదానంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వాలీబాల్, ఖోఖో కోర్టు, ఎక్సర్‌సైజ్ పరికరాలు ఏర్పాటు చేసి గ్రామీణప్రాంత క్రీడాకారులకు ఉపయోగపడేవిధంగా నిర్మాణం చేయాల్సి ఉండగా ప్రభుత్వం నుండి వచ్చే నిధులు సకాలంలో అందక పనులు చేద్దామన్నా సర్పంచ్‌లు ముందుకు రావడంలేదని అధికారులు అంటున్నారు. ఇది ఇలా ఉండగా ప్రభుత్వం చేపట్టిన మైదానాల నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టి క్రీడాకారులకు ఉపయోగపడేవిధంగా చర్యలు చేపట్టాలని గ్రామీణప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## ఇంటింటికి టిడిపి

నడిగూడెం, మార్చి 7 ప్రభాతవార్త



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మండలంలోని బృందావనపురం గ్రామంలో మంగళవారం ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్ ఒరుగంటి ప్రభాకర్, చిలుకూరు వైస్ ఎంపిపి జనపనేని కృష్ణారావు, మండల పార్టీ కన్వీనర్ గుండు నాగేశ్వరరావు, నాయకులు దొంతగాని శ్రీనివాసరావు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. తెలుగు దేశం హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పొందుపర్చిన కరపత్రాలను ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి అందజేశారు. పార్టీ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. రాష్ట్రంలో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని, టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. టిడిపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిఎల్ఎన్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి కాసాని వీరబాబు, కోదాడ పట్టణ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌గౌడ్, ఉపేందర్‌గౌడ్, యల్లమ్మ, వీరమ్మ, మంగమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## బంగారు భాషికములు బహుకరణ

నడిగూడెం, మార్చి 7 ప్రభాతవార్త



మండలంలోని రామాపురం గ్రామంలో గట్టుపై వెలసిన శ్రీ లక్ష్మీనర్సింహస్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా దాతలు ముందుకు వచ్చి మంగళ వారం బంగారు భాషికములను బహుకరించారు. రామాపురంకు చెందిన దాములూరి రాంకుమార్ – లక్ష్మీప్రియాంక దంపతులు వారి కుమార్తె మహి రూ. 25 వేలు విలువ చేసే బంగారు భాషికాలను స్వామి వారికి సమర్పించారు. కళ్యాణం సందర్భంగా భాషికాలను అందజేయడంతో దాతలను అభినందించారు. దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ అర్చకులు కోరారు.

## టాస్కా నూతన కమిటీ ఎన్నిక

మునగాల, మార్చి 7 ప్రభాతవార్త



మండల పరిధిలోని సీతానగరం తండాకు చెందిన టాస్కా నూతన కమిటీని సోమవారం రాత్రి ఏకగ్రీవంగా ఎను న్నకున్నారు. తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్స్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆరె రామకృష్ణారెడ్డి గ్రామంలోని వయోవృద్ధులందరినీ సమావేశపరచి వారికి ఉన్నటువంటి సాధక భాదకాలను తెలుసుకున్నారు. తల్లిదండ్రులను పోషించాల్సిన భాద్యత వారి పిల్లలదేననా, పోషించని వారిని టాస్కా అండదండలు అందజేస్తుందన్నారు. తల్లిదండ్రులను పోషించని వారికి మోటివేట్ చేసి తల్లిదండ్రుల గొప ్పతనాన్ని తెలియజేసి వాళ్లను చైతన్యపరుస్తుందన్నారు. మాట వినని వారిని ఆర్డీవో సహకారంతో 2007 చట్టం ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. టాస్కా నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా బాణోతు హరిలాల్, జూలకంటి కోటిరెడ్డి, సహాయ కార్యదర్శిగా బాదావత్ సక్రు, కార్యనిర్వాహక కార్యదర్శిగా బాదావత్ లచ్చా, కోశాధికారి బానోతు లాలుతో పాటు ఆరుగురిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కనకయ్య, నారాయణ, రామచంద్రారెడ్డి, గుడుగుంట్ల విద్యాసాగర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హోళీ సంబరాలు

కోదాడ రూరల్, మార్చి 7 ప్రభాతవార్త


చిగురించే ఆశలతో తమ జీవితాల్లోకి నూతనత్వాన్ని హోళీ రూపంలో సా ్వగతం పలికే భారతీయ సాంప్రదాయం రమణీయమైందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. హోళీ సందర్భంగా ప్రజలందరికీ హోళీ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హోళీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని పలువురు ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగస్తులు, ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ హోళీ పండుగ నేపథ్యంలో పల్లెలన్నీ వెన్నెల నవరాత్రుల్లో సాగే చిన్నారుల జాజిరి ఆట పాటలతో, కోలాట చప్పుళ్లతో ఉత్తేజం వెల్లివిరుస్తుందన్నారు. రంగుల నడుమ కేళీ కేరింతలతో సాగే హోళీ మానవ జీవితమే ఒక వేడుక అనే భావనను, ప్రకృతితో మమేకమై జీవించాలనే తత్వాన్ని మనకందిస్తుందన్నారు. భేదభావాలను వీడి పరస్పర ప్రేమాభిమానాలను చాటుకుంటూ ప్రజలందరూ సహజసిద్ధమైన రంగులతో హోళీ పండుగను సంతోషంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.



స్వరాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రగతి కార్యాచరణ, తెలంగాణలోని సకల జనుల జీవితాల్లో నిత్య వసంతాన్ని నింపిందన్నారు. ప్రజలందరి జీవితాలోల నూతనోత్తేజం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## ఘనంగా లక్ష్మీనర్సింహుని కళ్యాణం

మునగాల, మార్చి 7 ప్రభాతవార్త



మండల పరిధిలోని రేపాల శ్రీ లక్ష్మీనర్సింహుని కళ్యాణం సోమ వారం రాత్రి అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడు కలను ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. తొలుత ఎదుర్కోలు, రాత్రి 12 గంటల సమయంలో స్వామి వారి కళ్యాణం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చివలూరి రామకృష్ణా చార్యులు వేదపండిత మంత్రోచ్ఛరణల మధ్య వేడుకలను నిర్వహించారు. లక్ష్మీనర్సింహుని కళ్యాణం విశిష్టత, ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లి రమణ, దేవాలయ కమిటీ చైర్మన్ పొనుగోటి రంగా, ఎంపిటిసి సోమపంగు మోహన్, గ్రామస్తులు రామకృష్ణారెడ్డి, చివలూరి వికాసశర్మ, సాయికృష్ణమాచార్యులు, రామిరెడ్డి, ఉపేంద్ర, అనసూర్య, రమేష్, పిచ్చయ్య, కృష్ణ, మహేంద్రకుమార్, కోటయ్య, ఆంజనేయులు, సైదులు, లింగయ్య, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఆనందోత్సాహాలతో హోళీ వేడుకలు

నడిగూడెం, మార్చి 7 ప్రభాతవార్త



మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో హోళీ వేడుకలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. పిల్లలు, పెద్దలు, ఈ సంబరాల్లో పాల్గొన్నారు. రంగులను చల్లుకుంటూ హోళీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నడిగూడెం, బృందావనపురం, వేణుగోపాలపురం, రామాపురం, చాకిరాల, శ్రీరంగాపురం, వల్లాపురం, సిరిపురం తదితర గ్రామాల్లో కుల మతాలకతీతంగా పిల్లలు, పెద్దలు కోలాటాలు వేస్తూ చప్పట్లు కొడుతూ హోళీ సంబరాలు జరుపుకున్నారు. కాముని పాటలను ఆలపించారు. పలువురు ప్రజాప్రతినిధులు వేడుకల్లో పాల్గొని హోళీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

కోదాడ రూరల్, మార్చి 7 ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు స్థానిక శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్ నందు సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆర్డీవో కిషోర్‌కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో మహిళా ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, ఉత్తమ సేవలందించిన మహిళలకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ చేతుల మీదుగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి మహిళా ప్రజాప్రతినిధులు, మున్సిపల్ పాలకవర్గం, సిబ్బంది, మహిళా ప్రముఖులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## ఘనంగా హోళీ సంబరాలు

కోదాడ రూరల్, మార్చి 7 ప్రభాతవార్త



హోళీ పండుగ వచ్చిందంటే యువకులు, పిల్లలు, మహిళలు ఇలా చిన్నా పెద్ద తేడా లేకుండా కులమతాలకతీతంగా అందరూ రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా హోళీ జరుపుకుంటారని జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన తమ మిత్ర బృందంతో కలిసి సరదాగా పట్టణంలో తిరుగుతూ ప్రజలకు హోళీ శుభాకాంక్షలు తెలియజేస్తూ హోళీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంజన్‌గౌడ్ మాట్లాడుతూ హోళీకి విశిష్టమైన స్థానం ఉందన్నారు. ప్రేమాను రాగాలకు ప్రతీకగా ఈ పండుగ నిలుస్తుందని, నూతన ఒరవడిని గుర్తు చేస్తూ కులమతాలకతీతంగా ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా నిర్వ హించుకునే పండుగ హోళీ అన్నారు. రసాయనిక రంగులు వాడకుండా హోళీ పండుగను నిర్వహించుకోవాలన్నారు. రసాయనిక రంగుల వలన అనేక అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో దొరికే మోదుగు పువ్వులతో పాటు బుక్క గులాలు, పసుపును వాడితే బాగుంటు ందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు తంగెళ్లపల్లి లక్ష్మణ్, చలిగంటి ప్రసాద్, మదర్ థెరిస్సా సేవా యూత్ అధ్యక్షుడు ఆలవెల్లి నర్సి, పిడతల గోపి, రమేష్, సుధాకర్, గుంజ గోపి, సత్తార్, గుంజ కార్తీక్, సైదులు, నరేందర్, యూత్ సభ్యులు, అంజన ్న ఆర్మీ మిత్ర బృందం పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా కళ్యాణోత్సవం

నడిగూడెం, మార్చి 7 ప్రభాతవార్త



మండలంలోని రామాపురం గ్రామ సమీపంలో గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీనర్సింహస్వామి కళ్యాణ మహోత్సవం మంగళవారం ఘనంగా భక ్తిశ్రద్ధలతో నిర్వహించారు. రామాపురం, కృష్ణానగర్, బరాఖత్‌గూడెం తదితర గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని కన్నుల విందుగా తిలకించారు. పురోహితులు వారణాసి బుచ్చిరామయ్య, వెంకట ప్రసాద్, ప్రసాద్ ఎంతో నిష్టతో కళ్యాణోత్సవాన్ని చేపట్టారు. ప్రతి సంవత్సరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. దాతల సహకారంతో అన్నదానం చేపట్టగా సుమారు 5 వేల మంది భక్తులు అన్నదానంలో పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.

## టర్కీ భూకంప భాదితులకు ఆర్థిక సహాయం

కోదాడ రూరల్, మార్చి 7 ప్రభాతవార్త



జమాతే ఉల్మాయే హింద్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ ఖాదిర్ రషీద్ ఆధ్వర్యంలో కోదాడ పట్టణ, పరిసర గ్రామాల ప్రజల నుండి టర్కీ భూకంప భాదితుల సహాయార్థం సేకరించిన రూ. 2.40 లక్షల విరాళాలను మంగళవారం జమాత్ ఉలేమా కోదాడ భాద్యులు హైద్రాబాద్‌లో రాష్ట్ర అధ్యక్షుడు షబ్బీర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటి వ్యక్తులు ఆదపలో ఉన్నప్పుడు ఆదుకోవడం మానవత్వానికి నిదర్శనమన్నారు. భూకంపంలో వేలాది మంది ప్రాణాలు కోల్పోయి కుటుంబాలు చిన్నాభిన్నమై భీకరమైన పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జమైతే హింద్ కోదాడ యువకులు చేస్తున్న సామాజిక సేవను అభినందించారు. భూకంప భాదితులను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా హమీద్ సాహెబ్, మౌలానా ఇబ్రహీం సాహెబ్, అబ్దుల్ అజీజ్ సాబ్, హఫీజ్ సమైన్, హమీద్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోళీ సంబరాలు

పాలకవీడు, మార్చి 7 ప్రభాతవార్త



మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో హోలీ సంబరాలను మంగళవారం ఘనంగా ఉత్సాహంగా సంతోషంగా జరుపుకున్నారు. కుల మతాలకతీతంగా రంగులు పూసుకుంటూ యువత, చిన్నారులు, పెద్దలు ఘనంగా హోలీ పండుగను జరుపుకున్నారు. కల్మషం లేని మనసుతో మసకబారిన బతుకులకు కొత్త రంగులను జల్లుకుంటూ రంగోలి పండుగను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కోలాటాలు, చప్పట్లు, కాముని పాటలతో హోలీ సంబరాలు ఒకరిపై ఒకరు రంగులు పూసుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఘనంగా హోళీ సంబరాలు

అనంతగిరి, మార్చి 7 ప్రభాతవార్త



మండల కేంద్రమైన అనంతగిరి, చుట్టుపక్కల గ్రామాల్లో హోలీ వేడుకలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. పిల్లలు, పెద్దలు ఈ సంబరాల్లో పాల్గొన్నారు. రంగులను చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. శాంతినగర్, త్రిపురవరం, బొజ్జగూడెం తండా, అమీనాబాద్, కిష్టాపురం, పాలారం, గోల్‌తండా, వాయిలసింగవరం, వసంతాపురం తదితర గ్రామాల్లో కుల మతాలకతీతంగా పిల్లలు, పెద్దలు కోలాటాలు వేస్తూ చప్పట్లు కొడుతూ హోలీ సంబరాలు జరుపుకున్నారు. కాముని పాటలను ఆలపించారు. పలువురు ప్రజాప్రతినిధులు వేడుకల్లో పాల్గొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## సహజసిద్ధ రంగులతో హోళీ జరుపుకోవాలి

కోదాడ టౌన్, మార్చి 7 ప్రభాతవార్త



సహజ సిద్ధ రంగులతో హోలీ వేడుకలను జరుపుకోవాలని సేవ్ సాయిల్ సంస్థ వారి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని నయానగర్‌లో గడప గడపకు కరపత్రాలతో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రసాయనిక రంగుల వినియోగంతో కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. సింథటిక్ కలర్స్ వద్దు సహజసిద్ధ రంగులు ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సేవ్ సాయిల్ ఆర్గనైజర్స్ శెట్టి సూర్యప్రకాష్, జిల్లేపల్లి గోపి, వాలంటీర్లు శ్రీహర్ష, శరత్, సాయిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల బస్‌పాస్ మేళా

కోదాడ టౌన్, మార్చి 7 ప్రభాతవార్త

కోదాడ ఆర్టీసి డిపో పరిధిలోని అర్హులైన దివ్యాంగులకు బస్‌పాస్ మేళాను నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ శ్రీహర్ష తెలిపారు. ఈ నెల 8, 9 తేదీలలో అనంతగిరి, 10న బాలాజినగర్, 11న అమీనాబాద్, 13న కిష్టాపురం, 14న పాలారం, 16న చనుపల్లి, 17న బొజ్జగూడెం తండా గ్రామాల్లో శిబిరాలను ఏర్పాటు చేసి బస్‌పాస్‌లను అందజేయనున్నట్లు తెలిపారు. అర్హత గల దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు జీరాక్స్‌లతో పాటు రెండు పాస్‌ఫోటోలను తీసుకువచ్చి బస్‌పాస్‌లు పొందవచ్చున్నారు.

## ఘనంగా హోళీ వేడుకలు



మునగాల, మార్చి 7 ప్రభాతవార్త

హోలీ పండుగ సందర్భంగా మునగాల, మండల పరిధిలోని పలు గ్రామాల్లో హోలీ వేడుకలను మంగళవారం చిన్నా, పెద్ద తేడా లేకుండా అందరూ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాల మధ్య కేరింతలు కొడుతూ హోలీ శుభాకాంక్షలతో వేడుకలు నిర్వహించారు. నూతనోత్సాహంతో హోలీ వేడుకల్లో చిన్నా పెద్ద తారతమ్య భేదం లేకుండా ప్రతి ఒక్కరు వేడుకల్లో పాల్గొన్నారు.

## అన్నెం శిరీషకు సేవా నందిని అవార్డ్

హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 7 ప్రభాతవార్త



మండలంలోని వేపలసింగారం సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి మహిళ విశిష్ట కీర్తి పురస్కారంలో భాగంగాసేవా నందిని అవార్డ్ అందుకున్నారు. సోమవారం హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో తారా ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన మహిళ విశిష్ట పురస్కారం 2023వ సంవత్సరం సేవా నందిని అవార్డ్‌ను రాష్ట్ర బిసి కమీషన్ చైర్మన్ వకులాపురం కృష్ణమోహన్, సినీనటి మంజుభార్గవిచేతుల మీదుగా ఆమె అందుకున్నారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయితీని అభివృద్ధిపథంలో నడిపిం చడంతోపాటు కరోనా కాలంలో 60 రోజులపాటు గ్రామస్థుల సహకారంతో నిరుపేద కుటుంబాలకు ఉచిత అన్నదానం, నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన సందర్భంగా సేవా నందిని అవార్డ్‌ను అందజేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తారా అకాడమీసంస్థ చైర్మన్ సంకె రాకేష్, సినీ టెలివిజన్ ప్రముఖులు రోజారమణి, వై.విజయ, శారోనిలౌన్, రాగిణి, దివ్యవాణి, ప్రీతినిగమ్, ఢిల్లి రాజేశ్వరి, పోతురాజు రమేష్‌బాబు, శ్వేతకిరణ్, పలువురు సినీ నటులు, నృత్యకళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా హోళీ సంబరాలు

అడవిదేవులపల్లి మార్చి 7 ప్రభాతవార్త



మండలవ్యాప్తంగా హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. రంగుల పండుగ కేరింతలు ఆనందోత్సాహాల మధ్య మంగళవారం ప్రజలు హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పల్లె, తండాలలో ఏ వీధిలో చూసినా హోలీ వేడుకలు కనువిందు చేశాయి. చినా న్నరులు, యువతీ యువకులు, పెద్దలు రంగులలో మునిగి తేలారు. చిన్నా పెద్దకలిసి ఆడుతూ,పాడుతూ రంగులు పూసుకుంటూ సందడి చేశారు.మండల పరిధిలోని బంగారు కుంటతండా గ్రామపంచాయితీలో, చింతచెట్టుతండాలలో సోమవారం రాత్రి ప్రదాన కూడలిలో ఇంటిలోని పాత కట్టె సామాగ్రి తీసుకువచ్చి కామదహన వేడుకలు జరుపుకున్నారు. గిరిజనులు కొంత మంది గేరియా వేషం వేసి 11 రోజులు దీక్షలో ఉండి పాడిపంటలతో ఊరు బాగుండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, చుట్టుపక్కల గ్రామాలప్రజలు హోలీ పండుగ పురస్కరించుకొని వేడుకలు జరుపుకున్నారు. బంగారుగడ్డతండాలో ఎంపిపి బాలాజీ నాయ క్, అడవిదేవులపల్లి గ్రామంలో సర్పంచ్ కొత్త మర్రెడ్డి, ములకచర్ల గ్రామంలో పెరుమాళ్ల శ్రీనివాస్,ముదిమాణిక్యం గ్రామంలో సర్పంచ్ కొండలు హోలీ ఉత్సవాలలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. బంగారుకుంటతండాలో గిరిజన మహిళలు తండా వాసులు దప్పువాయిదా ్యల నడుమ గ్రామసర్పంచ్ సుజాత,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, ఎంపిటిసి కృష్ణకాంత్, జిలకరకుంటతండాలో కుర్ర పకీరా పాల్గొని చిన్న పెద్ద భేదం లేకుండా రంగులు ఒకరిపై ఒకరు చల్లుకొని హోలీ పండుగలో పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కొణతం వెంకటరెడ్డి మృతి

### - నివాళులర్పించిన ఎమ్మెల్యే సైదిరెడ్డి, ఆగ్రో చైర్మన్ విజయసింహారెడ్డి

నేరేడుచర్లటౌన్ మార్చి 7 ప్రభాతవార్త





నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం వెంకటరెడ్డి (పెద్ద) అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన నేరేడుచర్ల పట్టణ,మండల, జిల్లా కాంగ్రెస్ పార్టీలో పలు పదవులు చేశారు. 2001 నుండి 2006 వరకు నేరేడుచర్ల మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన నేరేడుచర్ల పరిసర ప్రాంతానికి సుపరిచితులు. మంగళవారం వెంకటరెడ్డి భౌతికకాయం వద్ద హుజూర్‌నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి, ఆగ్రో చైర్మన్ తిప ్పన విజయసింహారెడ్డిలు వేరువేరుగా సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. అంతేగాకుండా ఆయన మృతదేహాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీలనాయకులు, ప్రజలు సందర్శించి నివాళులర్పించారు.

## మండలవ్యాప్తంగా ఘనంగా హోళీ వేడుకలు

మఠంపల్లి మార్చి 7 ప్రభాతవార్త

మండలవ్యాప్తంగా హోలీ వేడుకలను ప్రజలు ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. కుల మతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు కన్నులపండువగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు, యువకులు, ప్రజలు ఒకరికొకరు రంగులు చల్లుకొని హోలీ సంబరాలలో మునిగి పోయారు. హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.గ్రామ సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, ఎంపిపి ముడావత్ పార్వతి, జడ్‌పిటిసి జగన్‌నాయక్ మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. గిరిజన తండాలలో గిరిజనులు ఆట పాటలతో హోలీ రంగులతో హోలీ సంబరాలను చల్లుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## 210వ రోజుకు చేరుకున్న జేఏసీ దీక్ష

రాజాపేట ప్రభాతవార్త:




రాజాపేట మండలంలోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసరపాంత్ర గ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతు, మంగళవారం 210వ రోజు చుట్టు ఉన్న గ్రామప్రజాల సమక్షంలో మహిళలు యువకులు పెద్దలు పాల్గొన్నారు. మాజీ ఎంపిఈసీ బల్ల కౌసల్య, పులి నవీన, చెన్న ఆంజనేయులు, ఎడ్ల శ్రవన్, చల్లురిచిన్న పోచయ్య, రచ్చ నర్సింహులు, కటకం శివ, బండరిరాజు, కటకం నగేష్, ఎదునూరి ప్రభాకర్, గోట్టిపాముల శ్రీనివాస్, గోళికిరన్, గుర్రం సిద్ధిరములు, బొమ్మ నరేష్, ఎల్.పాపిరెడ్డి, ఎల్.నర్సిరెడ్డి, ఎలగందుల శ్రీనివాస్, బల్ల నరహరి, ఎస్.కె.హుసేన్, పాము సత్తయ్య, ఆడెపు శ్రీశైలం, కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల(జేఏసీ) అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## యాదాద్రిలో సాంప్రదాయంగా హోలీ సేవ వసంతోత్సవం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదాద్రి శ్రీలక్ష్మినరసింహ స్వామి వారి క్షేత్రంలో మంగళవారం పౌర్ణమి రోజు హోలీ పండుగ సందర్భంగా సాంప్రదాయంగా విశేష కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం శ్రీ స్వామి అమ్మవార్లకు బత్తిస పేర్లతో ప్రత్యేకంగా అలంకరించారు. చందనం చల్లుకున్నారు. శ్రీ స్వామివారి కళ్యాణ మండపం ముందు స్వామి అమ్మవార్లను ఊరేగింపుగా వేంచేయించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు. ఆలయ ప్రధాన అర్చకులు నల్లంతీగల్, లక్ష్మీ, నరసంహ చార్యులు, శ్రీ స్వామివారి హోలీ సేవతత్సవం ప్రత్యేకతను ఆవశ్యకతను వివరించారు. శ్రీ స్వామివారికి మంగళహారతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, ఉద్యోగులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రిలో అధిక సంఖ్యలో మొక్కు కళ్యాణాలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదాద్రిలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి క్షేత్రంలో మంగళవారం విశేషమైన రోజు పౌర్ణమి కావడంతో అధిక సంఖ్యలో మొక్కు కళ్యాణాలు జరుపుకున్నారు. సుమారు 90 వరకు జంటలు కళ్యాళణాలను జరుపుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై అసిస్టెంట్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి జలజ దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులు పలువురు ప్రముఖులు మొక్కు కళ్యాణాలు నిర్వహించుకుని పూజలు చేశారు. అనంతరం ప్రత్యేక దర్శనం ద్వారా శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. వివిధ కైంకర్యాల ద్వారా శ్రీ స్వామివారి దేవస్థానానికి రూ.27లక్షలకుపైగా ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## శ్రీ స్వామివారి సేవలో సివిల్ సప్లై అసిస్టెంట్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారిని మంగళవారం తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై అసిస్టెంట్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి తన కుటుం సభ్యులు, బంధువులుతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మొదటగా స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్న శ్రీకాంత్‌రెడ్డ జలజ దంపతులు అష్టోత్తర పూజల్లో పాల్గొనగా అర్చకులు వేద ఆశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

## రాజాపేటలో హోలీ సంబరాలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో మంగళవారం హోలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. వయోభేదం లేకుండా యువకులు, పిల్లలు, పెద్దలు, నాయకులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు చెబుతున్నారు. రాజాపేట ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి పోలీస్ బృందానికి రాజాపేట వాసులు ఆనవాయితీగా డప్పు చప్పులతో వెళ్లి రంగులు చల్లి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## వివేకానంద యువజన సంఘ ఆధ్వర్యంలో హోలీ సంరాలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలో మంగళవారం వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో హోలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. గ్రామంలో వీధుల గుండా సంతోషంగా తిరుగుతూ ఒకరిపై ఒక రంగులు చల్లుకుని పండుగ సంరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వివేక యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు. రఘునాధపురం వాసులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న మల్టీ జోన్ ఐజీపీ

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని మంగళవారం మల్టీజోన్ ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు ఆశీర్వదించగా ఆలయాదికారి వీ.రాజు అభిషేక లడ్డు ప్రసాదం అందించారు.

## సిబ్బందితో కలిసి హోలీ సంబరాలు జరుపుకున్న యాదాద్రి మున్సిపల్ చైర్మన్

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదాద్రి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్ మునిసిపల్ సిబ్బందితో కలిసి మంగళవారం హోలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందిపై రంగులు చల్లుతూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ దంపతులకు కూడా సిబ్బంది రంగులు చల్లి సంతోషం వ్యక్తం చేశారు. యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ దంపతులు ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా హోలీ వేడుకలు

తిరుమలగిరి 07 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలో ఘనంగా హోలీ వేడుకలను నిర్వహించుకున్నారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో హోలీని ఘనంగా నిర్వహించారు. కుల మత, చిన్న పెద్ద తారతమ్యం లేకుండా హోలీ హోలీలా రంగ హోలీ అంటూ ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ హోలీ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.కోటచలం, రామ చంద్రన్‌గౌడ్, అయిత శ్రీనివాస్, డా.రమేష్, సంతోష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మహోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

చింతలపాలెం మార్చి 7 ప్రభాతవార్త



మండలపరిధిలోని దొండపాడు గ్రామంలో జరుగుతున్న 20వ వార్షి కోత్సవ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి రజిత దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజారులు,అర్చకులు నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూరా ష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని, సంస్కృతి సాంప్రదాయాలకు తెలంగాణ రా ష్ట్రం నిలయమన్నారు. గ్రామంలో ఎటువంటి విభేదాలు లేకుండా ఐకమత్యంగా ఈ జాతరను జరుపుకోవడం చాలా సంతో షదా యకమనా న్నరు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్, ఆలయ కమిటి ధర్మకర్త, కమిటి సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామస్తులందరు జాతరను జరుపుకోవడం సంతోషదాయకం

చింతలపాలెం మార్చి 7 ప్రభాతవార్త



గ్రామంలోని ప్రజలందరు ఐకమత్యంగా జాతరను జరుపుకోవడం చాలా సంతోషదాయకమని నల్లగొండ ఎంపి ఉత ్తమ్‌కుమార్‌రెడ్డి అనా న్నరు. మంగళవారం మండలపరిధిలోని దొండపాడు గ్రామంలో 20వ వార్షికోత్సవ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి ధర్మకర్త, కమిటి చైర్మన్, సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనా న్నరు.

# లబ్ధిదారులందరికీ గొర్రెల యూనిట్లను అందిస్తాం

## -దూదిమెట్ల బాలరాజు యాదవ్



గుండాల ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో రాష్ట్రంలోని ప్రతి గొల్ల, కురుమ కుటుంబానికి గొర్రెల యూనిట్లను అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నానని, రాష్ట్ర గొర్రెల మేకల పెంపకదారుల సంఘం చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ అన్నారు. గుండాల మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన సందర్భంల ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గొల్ల కురుమలకు ఆర్థిక పరిపుష్టి కల్పించాలనే మహోన్నత లక్షలతో గొర్రెల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, మార్కెట్‌లో పేర్లను ధరలకు అనుగుణంగా గొర్రెల కాపరులకు యూనిట్ ధరలను పెంచి ఎన్ని వేల కోట్లు ఖర్చయిన పరవాలేదని, ప్రతి లబ్ధిదారులకు వారు కోరుకున్న ప్రదేశంలోని గొర్రెలను కొనిచ్చేలా మార్గదర్శకాలు రూపిందించడం జరిగిందని, ఈ ప్రక్రియను త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని, దీంట్లో గొర్రెల కాపరులు ఎటువంటి ఆందోళనకు గురి కావద్దని ఆయన కోరారు. ఈ పథకం ప్రారంభించక ముందు ప్రభుత్వం రూపొందించిన నిబంధనలతో 18 సంవత్సరాలు తక్కువ ఉన్న లబ్ధిదారులు గొర్రెల పంపిణీ యూనిట్ల మంజూరిలో అవకాశం లేకుండా పోయిందని, తమకు కూడా న్యాయం చేయాలని పలువురు లబ్ధిదారులు ఇటీవల తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని, ఇదే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకోవడం జరిగిందని, ప్రస్తుతం ఈ అంశం ప్రభుత్వ పరిశీలన దశలో ఉందన్నారు. ఇతర చేతివృత్తుల కుటుంబాల తరహాలోనే గొల్ల కురమలకు 50 ఏళ్లకే పెన్షన్ సౌకర్యం కల్పించడంతోపాటు ప్రమాదవశాత్తు చనిపోయే జీవాలకాపరులకు పరిహారం అందేలా చొరవ చూపాలని, ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నపించడం జరిగిందన్నారు. ఈ గొల్ల , కురుమల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారన్నారు.

# ఘనంగా ఎలిమినేటి మాదవరెడ్డి 23వ వర్ధంతి

వలిగొండ ప్రభాతవార్త:




మాజీ మంత్రి ఎలిమినేటి మాదవరెడ్డి 23వ వర్ధంతి సందర్భంగా మంగళవారం బీఆర్ఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మాదవరెడ్డి చేసిన సెవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలోఓ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, ఎమ్మె లింగస్వామి, మాజీ జెడ్పీటీసీ మొగిళ్ల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ జనార్ధన్‌రెడ్డి, చెరుకు శివయ్య, ఆయిటి పాముల రవీంద్ర, ప్రభాకర్, ఎమ్మె లక్ష్మయ్య, కొండూరు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగ్వేర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు





మోత్కూర్ ప్రభాతవార్త: మోత్కూర్ పట్టణ కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం మంగళవారం తెల్లవారుజామున అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ కమల దంపతులు పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రమ్మ, మెగా రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్‌న గుండగోని రామచంద్ర గౌడ్, మంజుల, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, నార్మల్ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనరసింహారెడ్డి ,మాజీ జడ్పీటీసీ చింతల వరలక్ష్మి, విజయభాస్కర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సీ.శ్రీకాంత్, టిఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, బొడ్డుపల్లి కళ్యాణ్‌చక్రవర్తి, కొండ సోములు, గజ్జి మల్లేశం, కౌన్సిలర్‌లు లంకల సుజాత, వేణు, కారుపోతుల శిరీష్, కో.ఆప్షన్ సభ్యులు ఘనగాని నరసింహ, దేవస్థానం కమిటీ కమిటీ సభ్యులు బయ్యని రాజు, బుర్ర యాదవ్, కార్పొతుల వెంకన్న, కోమటి మచ్చ గిరి, మొరిగాల శ్రీను, మొరిగాల బుర్ర సంతు, బీసు రాంబాబు, వెంకన్న, లోడ యాదయ్య, వ్యాపారవేత్తలు, బుస శ్రీను, మెట్టు మంగేష్, మిట్టపల్లి నగేష్, సోమ వెంకన్న, మత్రి అనిల్, పాత్రికేయులు ఎస్.ఎన్.చారి, కాగితాల నర్సిరెడ్డి, డి.సోంబాబు, చేవూరి అనిల్, దబ్బటి రమేష్, శైలజ, కట్ట ఇంద్రజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండలో ఘనంగా హోలీ వేడుకలు

వలిగొండ ప్రభాతవార్త:



వలిగొండ మండలంలోని వివిధ గ్రామాలలో హోలీ పర్వదినం సందర్భంగా రంగు రంగుల కలర్లు చల్లుకుని, కోడిగుడ్లు కోట్టుకుని, బైక్‌లపై యువకులు శికారులు కొడుతూ వీధి వీధిన తిరిగి రంగులు చల్లుకుని ఆనందంతో గడిపారు. పట్టణంలో మహిళలు, చిన్నారులు, యువతలు, యువకులు కేరింతలతో పట్టణం అంత రంగుల మయమైనది, స్థానిక ఎస్ఐ పెంద్యాల ప్రభాకర్ గ్రామాలలో పట్టణాలలో తమ సిబ్బందితో పర్యటించి ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహించారు.

# ఘనంగా హోలీ సంబరాలు



తుర్కపల్లి ప్రభాతవార్త: తుర్కపల్లి కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో కుల, మతాలకతీతంగా రంగులు పూసుకుంటూ చిన్నలు, పెద్దలు ఘనంగా హోలీ పండుగను జరుపుకున్నారు. కల్మషం లేని మనసుతో మస్కబారిన బతుకులకు కొత్త రంగులను జల్లుకుంటూ రంగోలీ పండుగ జోరుగా నిర్వహించారు. చిన్నారులు కోలాటాలు, చప్పట్లు కామునిపాటలతో హోలీ సంబరాలు ఒకరిపై ఒకరు రంగులు పూసుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఎంపీపీ భూక్యా సుశీల రవీందరనాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, వైస్ ఎంపీపీ మహాదవుని శ్రీనివాస్, ఎంపీటీసీలు పలుగుల నవీన్‌కుమార్, బోరెడ్డి వనజ హనుమంత రెడ్డి, గిద్దె కరుణాకర్, కానగుంటి శ్రీనివాస్ యాదవ్, కోమటిరెడ్డి సంతోష, ప్రతిఆ రాజేష్, మోహన్‌బాబు, బోళ్ల కనక లక్ష్మి, సర్పంచులు పడాల వనిత శ్రీనివాస్, పోగుల ఆంజనేయులు, సోక్కుల మోహన్‌రెడ్డి, నాంసాన్ సత్యనారాయణ, జక్కుల శ్రీవాణి వెంకటేష్ యాదవ్, కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, వెన్నుకుచ్చి రామ్మోహన్ శర్మ, నాగారం మహేందర్, ఇమ్మడి మల్లప్ప, మండల ప్రత్యేక అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్, తహసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ మానే ఉమాదేవి, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్‌నాయక్, ప్రధాన కార్యదర్శ చాడ భాస్కర్‌రెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జాంగిర్, సిపిఐ మండల కార్యదర్శి సిల్వర్ దుర్గయ్య, మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మురుగు కాలువ పనులకు శంకుస్థాపన

అడ్డగూడూరు ప్రభాతవార్త:



లక్ష్మీదేవికాల్వ గ్రామంలో మురుగు కాల్వ పనులకు పీఏసీఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ చిగుళ్ల ఉపేంద్ర, రమేష్‌తో కలసి శంకుస్థాపన చేసారు. మండల పరిషత్ నిధులతో సుమారు రూ.5లక్షల వ్యయంతో నిర్మాణం చేస్తున్నట్లు ఎంపీటీసీ ఉపేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నీలగిరి నాగమణి శ్రీనివాస్, చెరుకు మధు, మారోజు మల్లయ్య, కంచనపల్లి గీతారాణి, బండి విజయ్, కో ఆప్షన మెంబర్ బండి యాదగిరి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వాసాలమర్రి రామాలయంలో అన్నదాన కార్యక్రమం

తుర్కపల్లి ప్రభాతవార్త: తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రతి పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం పోగుల ఆగయ్య కిష్టమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు సర్పంచు ఫోరం మండల అధ్యక్షుడు పోగుల ఆంజనేయులు స్రవంతి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు సభ్యులు మెరుగు సతీష్, బొల్లారం రవి, రామాలయం గుడి పురోహితుడు సత్యం పంతులు, తడక కృష్ణ, జైని కుమారస్వామి, జైని ప్రభాకర్, జైని చంద్రశేఖర్, జైని రామ్మోహన్, మురళి, తడక బాలరాజు, పలుకుల శ్యాంసుందర్, గర్దాసు అంజయ్య, పలుగుల గోపాల్, భూపాల్, పలుగుల ప్రకాష్, గ్రామస్తులు తదితరులు పాలొగన్నారు.



# ఘనంగా హోలీ సంబరాలు

గుండాల ప్రభాతవార్త: మండల పరిధిలోని వివిధ గ్రామాలలో కుల, మతాలకతీతంగా రంగులు పూసుకుంటూ హోలీ చిన్నలు, పెద్దలు ఘనంగా హోలీ పండుగను జరుపుకున్నారు. కల్మషం లేని మనసుతో మస్కబారిన బతుకులకు కొత్త రంగులను జల్లుకుంటూ రంగోలి పండుగ జోరుగా సంబరాలు జరుపుకున్నారు. చిన్నారులు కోలాటాలు, చప్పట్లు, కాముని పాటలతో హోలీ సంబరాలు ఒకరిపై ఒకరు రంగులు పూసుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# గ్రామాల్లో అంబరాన్నంటిన హోలీ సంబరాలు

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :





కాగజ్‌నగర్ మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం హోలీ సంబు రాలు అంబరాన్నంటాయి. రంగుల పండుగను కేరింతలు, ఆనందోత్సవాల మధ్య ప్రజలు హోలీ పండుగను మంగళవారం జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని ఏ వీధి చూసినా హోలీ వేడుకలు కనువిందు చేశాయి. చిన్నారులు, యువతీ యువకులు, పెద్దలు రంగుల్లో మునిగి తేలారు. పలుచోట్ల హోలీ సందర్భంగా కామదహనం నిర్వహించారు. చిన్నాపెద్దా కలిసి ఆడి పాడారు. రం గులు పూసు కుంటూ సందడి చేశా రు. అదే విధంగా యువత కోలాహలంతో గ్రామాలన్నీ సందడిగా మారాయి. పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు హోలీ పండుగ సందర్భంగా ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# మైనార్టీ బాలురు-I గురుకలంలో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ బలగల శివారులో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల,కళాశాల బాలుర-1 పాఠశాల ప్రిన్సిపల్ మీర్ షుజాద్‌అలీ హాష్మీ ఆద్వర్యంలో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా ఆర్ఎస్‌సి గుల్బం శ్రీధర్, విజిలెన్స్ అధికారి మహ్మద్ తాహీరుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో వారు మాట్లాడతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువుతోనే సాధ్యమవుతుందని అన్నారు. క్రమ శిక్షణతో కూడిన చదువుతో ఉన్నత స్థాయికి చేరవచ్చన్నారు. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని మంచిగా చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అదే విధంగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రి ప్యాడ్లు,పెన్నులు అందజేసి పరీక్షలో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఫేర్వెల్ డే సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల,కళాశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ సంబరాలు

కౌటాల,ప్రభాతవార్త :



కౌటాల మండలంలో హోలీ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ హోలీ పండుగను కులమతాలకు అతీతంగా పిల్లలు, పెద్దలు, మహిళలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. హోలీ అనంతరం యువకులు వద్ద గంగకు స్నానాలుక వెళ్లడంతో అక్కడ ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తుగా ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ జాగ్రత్త చర్యలు చేపట్టారు.

## ఘనంగా హోలీ

కెరమెరి,ప్రభాతవార్త :



కెరమెరి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు మంగళవారం హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుతూ ఆనందోత్సవాలతో పండుగను జరుపుకున్నారు. మండలంలోని మార్కెట్ ఏరియా నుండి పోలీస్‌స్టేషన్ వరకు బ్యాండు మేళాలతో నృత్యాలు చేసుకుంటూ ఎస్ఐ వెంకటేశ్వర్లకు రంగులు చల్లుతూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దేవేందర్, జగన్, రామారావు పూరీ, లక్ష్మణ్‌పూరీ,తదితరులు పాల్గొన్నారు.

## తిర్యానిలో ఘనంగా హోళి సంబరాలు


తిర్యాని,ప్రభాతవార్త;



తిర్యాని మండలంలో మంగళవారం మండల ప్రజలు హోళి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.ముందుగా సోమవారం రాత్రి మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివాసీ సాంప్రదాయబద్ధంగా కామదహనం కార్యక్రమాన్ని నిర్వహించారు.మంగళవారం ఉదయం దేవుళ్ళకు నైవేద్యాలు సమర్పించారు.అనంతరం చిన్నపెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.కాగా మండల కేంద్రంలో యువకులు డోలు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ హోళి సంబరాలు జరుపుకున్నారు.

## ఘనంగా హోలీ సంబరాలు

దహెగాం,ప్రభాతవార్త :



దహెగాం మండలంలోని గ్రామ గ్రామాన ప్రజలందరూ మంగళవారం హోలీ పండుగను చాలా సంతోషంగా జరుపుకున్నారు. తెల్లవారు జామున కామధహనం చేసి అనంతరం ఒకరికొకరు హోలీ శుభాకాంక్షులు తెలుపుకున్నారు. చిన్న,పెద్ద,మహిళలు ఉత్సాహంగా రంగులు చల్లుకుంటు ఎంతో ఆనందంగా రంగుల ఆటలు ఆడారు. యువకులు మధ్యాహ్నం వరకు హోలీ ఆడి ఊరి దగ్గరలో ఉన్న పెద్దవాగులో స్నానం చేయడానికి వెళ్లారు. కాముని పౌర్ణమి సందర్భంగా పిల్లలు, పెద్దలు గ్రామాలలో జాజిరి ఆట ఆడినారు, హోలీ పండగ సందర్భంగా గ్రామాలన్ని రంగులు హరివిల్లు మారాయి.

## కాగజ్‌నగర్ పట్టణంలో ఘనంగా హోలీ సంబరాలు

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయబద్ధంగా సోమవారం కామదహనం చేసి మంగళవారం ఆయా కాలనీలకు చెందిన పట్టణ వాసులు రంగుల్లో మునిగి తేలారు. యువతీ యువకులు, చిన్న పెద్ద బేధం లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ అనంతరం కోనేరు యువసేన, పలు సంఘాల సభ్యులు కలిసి సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఇంటికి వెళ్లి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా మార్వాడి సమాజ్, ఆర్యవైశ్య సమాజ్‌కు చెందిన మహిళలు పలువురు పెద్ద సంఖ్యలో హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక మార్వాడిలు పాటలు పాడుతూ హోలీ ఆడారు. మహిలలు ప్రత్యేక నృత్యాలు చేస్తూ వేడుకలు చేసుకున్నారు. రంగులు చల్లుకుంటూ ఒకరికొక్కరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దీంతో వీధులన్నీ రంగులమయంగా మారాయి.

## స్త్రీ పురుష సమానత్వంకై పోరాడుదాం

గరిడేపల్లి మార్చి 7 ప్రభాతవార్త




వెలిదండలో ప్రగతిశీల మహిళ సంఘం గ్రామ కమిటి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమానికి అధ్యక్షత వహించిన వల్లపుదాసు రాజ్యం. పివోడబ్ల్యు డివిజన్ నాయకులు వీసాల దుర్గమ్మ, మేకల రాజేశ్వరిలు మాట్లాడుతూ భారతదేశంలో ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మహిళలపై హిందుత్వ శక్తులు దాడులకు పాల్పడుతున్నారని, మహిళలపై లైంగిక దాడులు, హత్యలకు కారకులైన దోషులను శిక్షించేందుకు పాలకవర్గాలు చర్యలు చేపట్టడంలో విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యతవహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుగ్గి చైతన్య, పోటు మంగమ్మ, అనంత, రమ, ఐఎఫ్‌టియుజిల్లా అధ్యక్షులు కామళ్ల నవీన్, మాజీ సర్పంచ్ మాశెట్టి అంజయ్య, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి వీసాల వెంకటేశ్వర్లు, జనగాని నరేంద్ర, గండు నాగేంద్ర, కామళ్ల భవాని, మేకల కనకారావు, గుండు సైదమ్మ, కారింగుల సుక్కమ్మ, దాసు సరోజన, చనగాని వెంకటరమణ, కామళ్ల భాగ్యమ్మ, గుండు రమణ, దూదిపాల ధనమ్మ, కామళ్ల శైలజ, వల్లపుదాసు రాజు, కామళ్ల సుందరయ్య, వల్లపుదాసు నరేష్, గట్టు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా హోళీ వేడుకలు

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 7 ప్రభాతవార్త



రంగుల పండుగ హోళీ వేడుకలను హుజూర్‌నగర్ పట్టణంతో పాటు మండలపరిధిలోని అన్ని గ్రామాలలో కుల,మతాలకతీతంగా మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ ఆత్మీయతతో హోళీ పండుగ జరుపుకున్నారు. పట్టణ పరిధిలోని అన్ని వార్డులలో మహిళలు, యువకులు, చిన్నారులు హోళీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు ప్రజాప్రతినిధులు, యవతీయువకులు, మహిళలు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి హోళీ శుభాకాంక్షలు తెలిపారు. వారితో కలిసి ఎమ్మెల్యే సైదిరెడ్డి రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, యువతీ యువకులు, మహిళలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి బాలికల కరాటే పోటీలు

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఆదివాసి భవన్‌లో జిల్లాస్తాయి బాలికల కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాయం కాగజ్‌నగర్ బాలికలు ప్రతిభ కనబర్చి సింగిల్ కటారంగల్లో ప్రథమక స్థానంలో లావణ్య, ఐశ్వర్య, రేణుక ద్వితీయ స్థానంలో సాయి లీలగర్ల్స్ ఫైట్ రంగంలో ద్వితీయ స్థానంలో రాగ ప్రవీణ ఆశ్విని మనిషా,సుమిత్ర,హారిక తదితరులు కరాటే షీల్డ్, ప్రశంసా పత్రాలు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కోవలక్ష్మి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కరాటే పోటీల్లో రాణించిన బాలికలను విద్యాలయ ఇంచార్జి ప్రత్యేక అధికారిని కె.జ్యోతి, మహిళా ఉపాధ్యాయులు రాణి, విజయలక్ష్మి, స్వాతి, నిర్మల, ప్రసన్న, వెంగమాంబ,త్రివేణి, శాంభవి,కవిత,వనిత, గీత,సునంద,శ్రీదేవి, తదితరులు అభినందించారు.



# ఓ మహిళ అందుకో ఈ వందనం ..

హుజూర్‌నగర్ మార్చి 7 ప్రభాతవార్త




నేటి సమాజంలో మహిళలకు సహకారాన్ని అందిస్తే అన్ని రంగాలలో రాణిస్తారని హుజూర్‌నగర్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ గెల్లి అర్చన అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తె లియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఒక పల్లెలో ఆటో నుంచి విమానరంగం వరకు నేడు మహిళలు రాణిస్తుండటం ఎంతో గర్వకారణం అన్నారు. అన్ని రంగాలలో రాణిస్తున్న మహిళలకు రక్షణగా ప్రభుత్వాలు, పాలకులు అండగా ఉండాలన్నారు. అక్కడక ్కడ ఇప్పటికీ మహిళల ఆత్మవిశ్వాసం దెబ ్బతినే విధంగా కొని ్న సంఘటనలు చోటు చేసుకుంటున్నప్పటికీ యువతులు, మహిళలు ధైర్యంగా తాను ఎంచుకున్న మార ్గంలో లక్షా ్యలను సాధించే దిశగా ముందుకు వెళ్లేందుకు అవసరమైన అవకాశాలను పాలకులు ప్రభుత్వాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమపథకాలను ప్రవేశపెడు తూ వారి అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. నేడు వేలాదిమంది బాలికలు సాఫ్‌వేర్ రంగంలో రాణిస్తూ అంత ర్జాతీయంగా గుర్తింపు తెచు ్చకుంటున్నారని, ఎన్నో దేశాలలో మన దేశానికి చెందిన, రాష్ట్రానికి చెందిన అనేక మంది యువతులు తమ నైపుణ్యతను ప్రదర్శిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న తీరు ఎంతో గర్వకారణమన్నారు. సామాజికంగా, రాజకీయంగా కూడా మహిళలు మరింత రాణించే విధంగా ప్రభుత్వాలు, పాలకులు మరిన్ని మార్పులు తీసుకువచ్చి అవకాశాలు పెంపొందించే విధంగా కృషి చేయాలన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత ్సవం సదర్భంగా మహిళల కు సెలవుదినంగా ప్రకటించి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మహిళల పట్ల ఉన్న అభిమానాన్ని చాటుకున్నారని తెలిపారు.

**మహిళలకు రా ష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుంది...**

**జడ్‌పిటిసి చింతారెడ్డి చంద్రకళ, చింతలపాలెం**

అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా చింతలపాలెం జడ్‌పిటిసి చింతారెడ్డి చంద్రకళ మహిళలక శుభాకా ంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో మహిళలు అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నారని పురుషులతో సమానంగా అన్ని రంగాలలో పోటీ పడుతూ తమ ప్రతిభను చాటుకుంటున్నారని గుర్తించి అంతర్జాతీయ మహిళ దినో త్సవం రోజున సెలవు ప్రకటించినందుకు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు మహిళల తరపున ధన్యవాదాలు తెలిపారు. మహిళ



లకు ఈ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను నేడు సిఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయమే నిదర్శనమని చెప్పారు. ఆడ పిల్లల పెళ్లిళ్లకు రాజకీయాలకు కులమతాలకతీతంగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు, గర్భిణీ స్త్రీలకు కెసిఆర్‌కిట్, అంగన్‌వాడీ కేంద్రం ద్వారా పోషక పదార్థాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. తెలంగాణలోమహిళలను సన్మానించు కోవడంతోపాటు సమస్యలు ఉన్న మహిళలను ఆదుకునేందుకు సేవా గృహాలు, స్టేట్‌హోమ్ ్స,సూ ్వధార్ హోమ్స్, వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్, వృద్ధాప్య గృహాలు, ప్రత్యేక పాలిటెకి ్నక్, డిగ్రీ మహిళ రెసిడెన్షియల్ కా లేజీలు నిర్వహిస్తూ ఆడ పిల్లల, మహిళల సమగ్ర వికాససం, సంరక్షణ కోసం కృషి చేస్తున్నారన్నారు. ఇలా అన్ని దశలలో ఆడ పిల్లలు, మహిళలను ఆదుకొని వారి సమగ్ర వికాసం, భద్రత కోసం ఈ ప్రభుత్వం అహర్నిశలుపాటు పడుతుందని అన్నారు. ప్రభుత్వం కల్పించే ప్రతి పథకంలో భాగస్వామ్యమై వాటిని విజయవంతం చేసూ ్త ప్రభు త్వానికి నిరంతరం అండగా కొనసాగుతున్న మహిళలందరికీ మరోసారి అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాం క్షలు తెలిపారు.

**నేటి సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తునా ్నరు..**

**జడ్‌పిటిసి, ముడావత్ పార్వతి, మఠంపల్లి**

నేను గిరిజన మహిళను అయి ఉండి ఎంపిపిగా గెలిచి ప్రజాసేవ చేయడం సంతోషంగా ఉందని ఆమె అన్నారు. నేటి సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు రాణించడం సంతోషించదగ్గ విషయమని అన్ని రంగాలలో మహిళలు రాణి స్తున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళల సాధికారత కోసం ఎంతో కృషి చేస్తుందని, సామాజికంగా, రాజకీయంగా మహిళలు ముందుం డాలనే సదుద్దేశ్యంతో సిఎం కెసిఆర్ మహిళలకు అన్ని రంగాలలో తగు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మండల ప్రజల ఆశీర్వాదంతో నేను ఎంపిపినై గిరిజనుల అభు ్యన్నతి కోసం తనవంతు సహకారం అందించడం సంతోషదాయకమన్నారు. అందరికీ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి మార్చి 7 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్ట పల్లిరావు,కార్యనిర్వ హణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మ నాభాచార్యులు, బదరీనారాయణచార్యులు,లక్ష్మి నర్సి ంహమూర్తి, ఆంజనేయా చార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను ఓదార్చిన ఎమ్మెల్యే శానంపూడి

మేళ్ళచెరువు మార్చి 7 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం హుజూర్‌నగర్ నియోజవర్గ నియోజకవర్గ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి బాధిత కుటుంబాలను ఓదార్చారు. వార్డు సభ్యులు ఇరిగెల ఉమ తండ్రి సాముల పిచ్చిరెడ్డి ఇటీవలమృతి చెందగా ఆ కుటుంబాన్ని ఓదార్చి



పరామర్శించారు. వారు ్డ సభ్యులు జనిగ సర్వయ్య తండ్రి ఇటీవల మృతిచెందగా ఆ కుటుంబాన్ని ఓదార్చి పరామర్శించారు. ఆలయధర్మకర్త చాగంరెడ్డి శ్రీనివాసరెడ్డి కుటుంబాన్ని ఓదార్చిపరామర్శించారు. మూడు కుటుంబాలలో మృతి చెందిన వారి చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమాలలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డితో పాటు పెద్దసంఖ్యలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పని చేయని సిసి కెమెరాలు

తిరుమలగిరి 07 ప్రభాతవార్త

తిరుమలగిరి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో సిసి కెమెరాలు పని చేయడం లేదు. గతంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ సిసి కెమెరాలు నేడు పని చేయడం లేదు. ఉమ్మడి నల్గొండ జిల్లా ఉన్న గ్రామంలో మండల కేంద్రంలో దాతల సహకారంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. ఆనాటి ఎస్పీ సిసి కెమెరాలను ప్రారంభించి ఒక సిసి కెమెరా వంద సిబ్బందితో సమానమన్నారు. కాని నేడు సిసి కెమెరాలు పని చేయకపోవడంతో ఒకరితో కూడా సమానం కాకుండైందని ఆ మండల ప్రజలు ఆరోస్తున్నారు. గతంలో తిరుమలగిరి మండల కేంద్రంతో పాటు వెలిశాల తిరుమలగిరి చౌరస్తాలో దాతల సహకారంతో 20 లక్షలతో ఏర్పాటు చేశారని అవి పనిచేయకపోవడంతో ఎవరి అడగాలో తెలియని సందిగ్ధంలో ఉన్నారన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ఉంటే ఏ సమస్య వచ్చిన పోలీసు అధికారులను అడిగి తెలుసు కోవచ్చాన్నారు. ప్రైవేట్ దాతల సహకారంతో ఏర్పాటు చేయడం వల్ల నిర్వీర్యంగా ఉంటున్నా యన్నారు. సిసి కెమెరాలతో దొంగలను పట్టుకోని శిక్షించే వారని కాని నేడు దొంగ ఎవరో దొర ఎవరో తెలియని పరిస్థితిలో అయోమయంలో ఉన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి నుంచి ఇసుక రవాణా జరుగు తున్నప్పటికి లారీలను కనిపెట్టడానికి సిసి కెమెరాలు పనిచేయకపోవడంతో ఎవరిని ఏమి అనలేని పరిస్థితి ఉందన్నారు. నాలుగు రోడ్ల కూడలిలో నాలుగు సిసి కెమెరాలు పని చేయడం లేదని అంటే 400 మంది పోలీస్‌స్టేషన్‌లో పనిచేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. తాటిపాముల, నందాపురం, ఈటూరు గ్రామాల మీదుగా అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నప్పటికి రెవెన్యూ, పోలీసులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనిపై విచారణ జరిపి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పర్మిషన్ మాత్రం అడ్డగూడూరు, ఇసుక తోలకం మాత్రం నాగారం మండలం నుంచి అని ఈ పరిస్థితి ఏంటని దీనిపై సుర్యాపేట మైనింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో హోళీ సంబరాలు

**- జన్మదిన వివాహ వేడుకలు, సేవా కార్యక్రమాలు**

నేరేడుచర్లటౌన్ మార్చి 7 ప్రభాతవార్త

నేరేడుచర్లలోని ఎస్ఆర్‌కె అపార్ట్‌మెంట్‌లో మంగళవారం హోళీ సందర్భంగా వాసవి వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో అ త్యంత ఉత్సా హంగా ఉల్లాసంగా హోళీ సంబరాలను జరుపుకునా ్నరు. వాసవి వనితాక్లబ్ సభ్యులు చిన్నా పెద్ద తరతమ బేధం లేకుండా సాంప్రదాయబద్ధమైన రంగులను ఒకరినొకరు పూసుకొని ఆనందోత్సా హాల మధ్య హోళీ పండుగను జరుపుకున్నారు. హోళీ సంబరాలతో సందడి సందడిగా కనిపించింది. ఒకరినొకరు హోళీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వాసవి డిస్ట్రి ్రక్ట్ ఛైర్మన్ వంగవీటి గురుమూర్తి ఆయన సతీమణి శ్రీలక్ష్మిలు హోళీ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ కా ్యబినెట్ కోశాధికారి రాచకొండ విజయలక్ష్మి జన్మదినం సందర్భంగా అమెరికాలోని నార్త్ కరోలిన్ ఎన్ఆర్ఐ వాసవిక్లబ్ అధ్యక్షురాలు




సుధారాణి, ప్రముఖ వ్యాపారవేత్త వీరమళ్ల సత్యనారాయణ రాజ్యలక్ష్మిల వివాహ వార్షికోత్సవాల సందర్భంగా వారిచే కేక్ కట్ చేయించి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల మున్సిపాల్టీ పారిశుద్ధ్య కార్మికుడు మట్టయ్య సతీమణి కిడ్నీ సంబంధితవ్యా ధితో చికిత్స పొందుతుండగా క్లబ్ నుండి రూ.10 వేలు, రాచకొండ విజయలక్ష్మి రూ.8వేలు, నిరుపేద సోమయ్య కుటుంబానికి క్లబ్ తరపున రూ.5 వేలు, రాచకొండ విజయలక్ష్మి రూ.2500లు ఆర్థికసహాయం అందజేసి నేడు సేవా కార ్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవిక్ ్లబ్ ఇంటర్నేషల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గరిణె అరు ణ, మండల మహిళ విభాగం అధ్యక్షురాలు కందిబండ వాసంతి, వాసవిక్లబ్ డిస్ట్రిక్ట్ ఇంఛార్జ్ రాచకొండ శ్రీనివాస రావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పాల్వాయి రమేష్, వాసవి వనితాక్లబ్‌ల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు కొత్త లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలత, గజ్జల కోటేశ్వరరావు, కోశాధికారి ఈగా భాగ్యలక్ష్మి, మాజీ అధ్యక్షులు మురారిశెట్టి రమేష్, గోళ ్లసుధాకర్, ఊట్కూరి నటరాజ్, మాజీ ప్రధాన కార్యదర్శి పాల్వాయి గోపాలకృష్ణ, వీరవెల్లి కోటేశ్వరరావు, వెంపటి వెంకన ్న, రాచకొండ రామకోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, గుండా సత్యనారాయణ, మాజీ జోన్ ఛైర్మన్ గెల్లి మహలక్ష్మి, కొత్త పద్మ, పాల్వాయి అనిత, తడకమళ్ల అరుణ, గోళ్ల సద్గుణ, కురువెళ్ల సంధ్య, రాచకొండ పావని, మాశెట్టి నర్మద, ధనలక్ష్మి, గరిణె జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఉన్నత స్థానాలలో ఉండాలి

## - మేళ్ళచెరువు ఎంపిపి కొట్టె పద్మ



<u>మేళ్ళచెరువు మార్చి 7 ప్రభాతవార్త</u>

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో మంగళవారం మహిళ దినోత్సవ కార్యక్రమాల సందర్భంగా ఎంపిపి కొట్టె పద్మ ప్రభాతవార్తతో మాట్లాడుతూ మహిళలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ఉన్నత స్థానాలలో ఉండాలని, దేశ పరిపాలన, దేశ అభివృద్ధికి మొదటి స్తంభం అయిన న్యాయవ్యవస్థలో, రెండవ స్థంభమైన చట్టసభలలో, మూడవ స్తంభమైన కార్యనిర్వహణ యంత్రాంగంలో, నాల్గవ స్థంభమైన ప త్రికారంగంలో మహిళలు ముందుండాలని పిలుపు నిచ్చారు. విద్యావైద్య రంగాలలో మహిళలు శ్రద్ధ చూపాలని, గ్రామ, మండలస్థాయి నుండి పార్లమెంట్ స్థాయి వరకు ప్రజాప్రతినిధులలో 50శాతం మహిళలు ఉండాలని, గ్రామ, మండలస్థాయి ప్రభుత్వ కార్యాలయాల నుండిరాష్ట్ర, దేశ రాజధానుల ప్రభుత్వ కార్యాలయాలలో మహిళ సంఖ్య 50శాతం ఉండాలని కోరారు. వివిధ వాహనములైన కార్లు, బసు ్సలు, రైళ్లు, విమానాలు నడపడంలో మహిళల సంఖ్య అధికంగా ఉండాలని, దేశ రక్షణకు మిలటరీ సైన్యంలోకూడా మహిళలు పెద్దసంఖ్యలో ఉ ండాలన్నారు. నేటి బాలికలంతా ధైర్యంతో, ఓపిక, సహనం, క్రమ శిక్షణతో వ్యవహరించి అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి ఎదగాలని, దేశ అభివృద్ధి కార్యక్రమాలలో మహిళలపాత్ర గొప్పగా ఉండాలని పిలుపునిచ్చారు.

## వేపలమాదారంలో ఎద్దుల పందేలను ప్రారంభించిన ఎమ్మెల్యే శానంపూడి

<u>మేళ్ళచెరువు మార్చి 7 ప్రభాతవార్త</u>

మండలంలోని వేపలమాదారం గ్రామంలో మంగళవారం శ్రీలక్ష్మితిరుపతమ ్మ కళ్యాణ మహోత్సవ జాతర కార్యక్రమాలలో భాగంగా ఎద్దుల పందెములను, రైతు సంబరాలను హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యుడు శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. పాలపండ్ల సైజు, టచ్ సైజు, రెండుపండ్ల సైజు ఎద్దుల పందేలు ఉత్సాహ భరి తంగా కొనసాగాయి. తదుపరి ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకొని అభిషేక కార ్యక్రమాలలో పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమాలలో శిష్ట వెంకటసోమయాజులు, అమరనాయిని కొండల్‌రావు, షేక్ మస్తాన్, రామిశెట్టి శ్రీనివాసరావు, మర్ల వీరయ ్య, కర్నె గురవారెడ్డి. బోగాల శంభిరెడ్డి, సూరె కనకయ ్య, దొమసుబ్బయ్య, అచ్చయ ్య, జువాజి వెంకయ ్య, అమరనాగిని వెంకటేశ్వరరావు, సతీష్‌రావు, షేక్ రంజాన్, కర్నె రాజ శేఖర్‌రెడ్డి, పగడాల పెదశ్రీను, కిష్టపాటి చిన కోటిరెడ్డి, మల్‌రెడ్డి నర్సింహారెడ్డి, భారీ సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొనా ్నరు.



# ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై కేసు నమోదు

<u>నల్లగొండ టౌన్, మార్చి 7 ప్రభాతవార్త</u>

భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. బెదిరింపులపై చెరుకు సుధాకర్, ఆయన కుమారుడు సుహాస్ పోలీసులకు ఫిర్యాధు చేశారు. ఈ ఫిర్యాధు ఆధారంగా పోలీసులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై ఐపీసీ 506 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. టిపిసిసి ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్ తనయుడు సుహాస్‌కు ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫోన్ చేసి బెదిరింపులకు దిగాడు. తనపై విమర్శలు మానుకోవాలని కోమటిరెడ్డి వెంకటరెడ్డి వార్నింగ్ ఇచ్చాడు. తన అభిమానులు, కార్యకర్తలు చెరుకు సుధాకర్‌ను చంపేందుకు వంద కార్లలో తిరుగుతున్నారని బెదిరించిన ఆడియో సంభాషణ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఆడియో సంభాషణపై భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిన్న వివరణ ఇచ్చారు. భావోద్వేగంతోనే తాను వ్యాఖ్యలు చేసినట్లుగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఈ విషయానికి ఇప్పటితో ఫుల్‌స్టాప్ పెట్టాలని ఆయన చెరుకు సుధాకర్‌ను కోరారు. తన కొడుకుకు ఫోన్ చేసి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బెదిరింపులకు పాల్పడడంపై కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘానికి చెరుకు సుధాకర్ ఫిర్యాధు చేశారు. అంతే కాదు రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలకు చెరుకు సుధాకర్ లేఖ రాశారు. బెదిరింపులపై చెరుకు సుధాకర్, ఆయన కుమారుడు సహాస్‌లు పోలీసులకు ఫిర్యాధు చేశారు. ఈ ఫిర్యాధు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు.

## శ్రీ వేణుగోపాలస్వామి తిరుకళ్యాణ మహోత్సవం



<u>కనగల్, మార్చి 7 ప్రభాతవార్త</u>

మండల కేంద్రమైన కనగల్‌లోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి తిరు కళ్యాణ మహోత్సవ వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామి వారికి ఉదయం నుండే సుప్రభాత సేవ, అభిషేకాలు, అర్చనలు తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్వామి వారి కళ్యాణాన్ని కన్నుల పండుగగా చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి చిట్ల వెంకన్న, సర్పంచ్ నర్సి ంగ్ సునీత కృష్ణయ్య, ఎంపిటిసి పాలకూరి సైదులు, మాజీ జడ్పీటీసి నర్సి ంగ్ శ్రీనివాస్‌గౌడ్, గ్రామ పెద్దలు అక్కినపల్లి శ్రీనివాస్, నర్సి ంగ్ లక్ష్మయ్య, బైరగోని అశోక్‌గౌడ్, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబరాన్నంటిని హోళీ సంబరాలు



<u>నల్లగొండ టౌన్, మార్చి 7 ప్రభాతవార్త</u>

పట్టణంలో హోళీ సంబరాలు అ ంబరాన్నంటాయి. పట్టణంలోని శివాజినగర్, నాగార్జున కాలనీలో మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హోళీ సందర్భంగా బిఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి నివాసానికి విచ్చేసి కిషన్‌రెడ్డికి రంగులు పూసి హోళీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులు, మహిళలు తీన్మార్ డ్యాన్సు లు వేస్తూ కేరింతలతో ఆనందోత్సా హాల మధ్య హోళీ వేడుకలు జరుపుకుని ప్రతి ఒక్కరి జీవితం రంగుల మయం కావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు మందడి మధుసూదన్‌రెడ్డి, నాంపల్లి మనోహర్, సుధాకర్‌రెడ్డి, కృష్ణ, పోలే వెంకటాద్రి, ఎద్దుల అరుణాకర్‌రెడ్డి, ఒప్పుల మారుతీ ప్రకాష్, ముక్కామల్ల వెంకన్న, పంతంగి లింగయ్య, మల్లేష్, శంకర్, వాసు, ఆంజనేయులు, ఇందిర, కట్ట శ్రీను, కంచర్ల శ్రవణ్‌గౌడ్, కొండాపురం అరుణ్, సాయి, సన్ని, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కన్నుల పండువగా బోనాల ఉత్సవం

<u>మేళ్ళచెరువు మార్చి 7 ప్రభాతవార్త</u>



స్థానిక శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్యస్వామి వార్ల ఆలయంలో మంగళవారం బోనాల ఉత్సవ కార్య క్రమాలు కన్ను ల పండువగా సాగాయి. తొలి బోనం చినపంగు పెదనాగయ్య కుటుంబసభ ్యలు సమర్పించగా తదుపరి వేలాది మంది మహిళలు బోనాలు సమర్పించుకున్నారు. చైర్మన్ బత్తుల వెంకటస్వామి వెంకటరమణ దంపతులు భక్తుల ందరికీ అన్న ప్రసాదం ఏరా ్పటు చేశారు. బత్తుల శివ, చినపంగు పెదనాగయ్య ఆధ్వర్యంలో ప్రభల ఉత్సవ కార్య క్రమాలు వైభవంగా జరిగాయి. కోలాటం పంతులు బీసం సైదులు ఆధ్వర్యంలో కోలాట ప్రదర్శనలు ఉత్సా హ భరితంగా సాగాయి. ఆలయ అర్చకులు పదిలోజు గోవిందాచారి గోవిందమ్మ సారథ్యంలో అమ్మవారికి సామూహిక కుంకుమార ్చనలు, సహస్రనామ అర్చనలు, అభిషేకములు శాస్రోక్తంగా జరిగాయి. ఎమ్మెలే ్య శానంపూడి సైదిరెడ్డి అమ్మవారిని దర్శించుకొని అభిషేక కార ్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ పందిళ్లపలి ్ల శంకర రెడ్డి, బుడ్డి వెంకటేశ్వరరావు రజిని, బత్తుల పెదసాంబయ్య, చిన సాంబయ్య, నాగసాంబయ ్య, శివనాగరాజుతో పాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా హోళీ సంబరాలు



<u>చండూరు,మార్చి 7,ప్రభాతవార్త:</u>

చండూరు మున్సి పాలిటీలో మంగళవారం చండూరు వాకర్స్ కమిటి ఆధ్వర్యంలో ఘపంగా హోలీసంబరాలు జరుపుకున్నారు. వాకర్స్ కమిటి మండల అధ్యక్షులు , ఆర్ఎంపిల సంఘంజిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ నాగిళ్ల నరసింహ ఆధ్వర్యంలో హోళీవేడుకలు నిర్వహించారు. కమిటి సభ్యులందరూ ఒకరికి ఒకరు రంగులు పూసుకునిహోళీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేసాని కరుణాకర్‌రెడ్డి బోయపల్లి హనుమంతు, పందుల సత్యం, నర్సి ంగ్ నరసింహ, మాదగోని ఆంజనేయులు, గంట శ్రీనివాస్, మాదగోని ప్రతాప్, గురజాల దానయ్య,తాడిచెట్టు వెంకన్న,సంఘపు సురేష్ తదితరలు పాల్గొన్నారు.

## క్రీడాకారిణి గీతకు ఆర్థిక సహాయం



## అందించిన కస్తూరి ఫౌండేషన్

<u>చండూరు,మార్చి 7,ప్రభాతవార్త:</u>

నల్లగొండ జిల్లా చండూరు మండలంలోని శిర్దేపల్లి గ్రామానికి చెందిన గంట నగేష్ కూతురు గంట గీత నల్లగొండలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతోంది. చిన్నప్పటినుండి చదువుతోపాటు ఆటల్లో మంచి ప్రతిభ కనబరుస్తూ ఇటీవల యూత్ ఫెడరేషన్ డెవలప్ గేమ్స్ ఆధ్వర్యంలో మధ్యప్రదేశ్‌లో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో తెలంగాణ తరుపున వివిద రాష్ట్రాల జట్టుతో తలపడి ఉత్తమ ప్రతిభ కనబరిచి,అంతర్జాతీయ పోటీలకు ఎంపిక అయ్యింది.కాగా నిరుపేదకుటుంబానికి చెందిన గంట గీత నేపాల్‌లో జరిగే పోటీలకు తన కుటుంబ ఆర్థికపరిస్థితుల దృష్ట్యా వెళ్లలేనేమో అని నిరాశతో ఉంది.విషయం తెలుసుకున్న కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ స్పందించి 15వేల

## ఘనంగా హోళి సంబరాలు

<u>హాలియా, ప్రభాతవార్త. మార్చి 7:</u>

అనుముల మండలంలోని గ్రామాల్లో హాలియా మున్సిపాలిటీలో హోళి సంబరాలను ఘనంగా నిర్వహించారు. కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా హోళి వేడుకలను యువకులు, చిన్నారులు, పెద్దలు రంగులు చల్లుకుంటూ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. హాలియా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే నోముల భగత్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సంబరాలను నిర్వహించగా, కౌన్సిలర్లు ఫోరం జిల్లా అధ్యక్షులు వర్ర వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, మున్సిపాలిటీలోని వార్డులో ప్రజలతో కలిసి రంగులు చల్లుకుంటూ అనందంగా హోళి సంబరాలను నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సలహాదారులు వెంపటి శంకరయ్య, నల్లగొండ సుధాకర్, చెరుపల్లి ముత్యాలు, సురభి రాంబాబు, చాపల సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, నకిరేకంటి సైదులు, పెద్దిరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, సైదాచారి, చెన్నయ్య, కోటపాటి చిన్న, దుర్గారావు, మొగులయ్య, సురభి నరేందర్, సాతిని వసంత్‌కుమార్, గాయకవాడ దేవేందర్, మహేష్, బండి రమేష్, మల్లేస్, మనోహర్, గోపి, సాయి,





చైతన్య, అశ్విన్, ప్రశాంత్, ఉదయ్, చరణ్, ప్రేమ్, మోహనాచారి, సోను, మహేష్, లక్ష్మి, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోళీ సంబరాలు

<u>చిలుకూరు, మార్చి 7 ప్రభాతవార్త ;</u>



మండలకేంద్రంతో పాటు వివిద గ్రామాలలలో కుల మతాలకతీతంగా హోళీ సంబరాలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు, యువత, మహిళలు రంగులు పూసుకున్నారు. కల్మష్యం లేని మనసులతో మస్కబారిన బతుకులకు కొత్త రంగులను జల్లుకుంటూ రంగోలి పండుగను జోరుగా నిర్వహించుకున్నారు. చిన్నారులు కోలాటాల చప్పట్లతో కాముని దాహనం చెశారు. హోళీ సందర్భంగా ఎంపిపి బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, ఎంపిడివో ఈదయ్య, తాహశీల్దా రాజేశ్వరిదేవి, వివిద సర్పంచ్‌లు ప్రజలకు హోళీ శుభాకాంక్షలు తెలిపారు.

## డివైడర్ నిర్మించాలని రహదారిపై రాస్తారోకో

<u>చిలుకూరు, మార్చి 7 ప్రభాతవార్త ;</u>

మండలకేంద్రంలోని జె,జె నగర్ కాలనీ వద్ద ఎన్,ఎచ్ 167,229 వద్ద డివైడర్, డ్రైనేజీ నిర్మించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో మంగళవారం హుజూర్‌నగర్-కోదాడ జీతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్,ఎచ్ 167,229లైన్ ఆనుకొని 600ల కుటుంభాల ప్రజలు నివసిస్తున్న కాలనీ దగ్గర ఆర్,ఎండ్,బి డిపిర్ట్‌మెంట్ ఎటువంటి రోడ్డు భద్రతా జాత్రలు తీసుకోకపోవడం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్,ఎండ్,బి డిపార్ట్‌మెంట్ చోరవ తీసుకోని డివైడర్, డ్రైనేజీ నిర్మంచాలని కొరారు. ఈకార్యక్రమంలో కందుకూరి ఉపేందర్, గజ్జి



ముత్యాలు, నూకపంగు వెంకటి, కందుకూరి కృష్ణమూరి, ప్రభాకర్, సిద్దెల శ్రీను, కాంపాటి రంజీత్, చీరంజీవి,నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మత సమరస్యానికి ప్రతీక హోలీ

<u>మాడ్గులపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:</u>



మత సమరస్యానికి హిందు, ముస్లింల నడుమ ఉన్నటు వంటి సోదరాభావానికి ప్రతీక హోలీ పండుగ అని మాడ్గులపల్లి మండల ప్రజా పరిషత్ కోఆప్షన్ మెంబర్ షేక్ మౌలాలి అన్నారు. హోలీ పండుగను మంగళవారం మాడ్గులపల్లి మండలంలోని తోపుచర్ల అగామోత్కూర్ గ్రామాలతో పాటు వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న, పెద్ద, ఆడ, మగ, పేద, ధనిక, కులం, మతం అనే తారతమ ్యం లేకుండా ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేముల బక్కయ్య, భూపతి నరేష్, షేక్ సర్దార్, షేక్ హుస్సేన్ షరీఫ్, షేక్ రషీద్, షేక్ మహిముద్, షేక్ అస్లాం, షేక్ సాజిబ్, షేక్ ఇమాం ఆలీ, షేక్ చోటా సర్దార్, షేక్ లతీఫ్, షరీఫ్, షేక్ మోదిన్, షేక్అక్బర్, షేక్ మేరాజ్‌పాషా, షేక్ రజాక్, షేక్ బాజి, అర్షద్, అజీమ్, అయాన్ తదితరులు పాల్గొన్నారు.

## హోళీ సంబరాలతో హోరెత్తిన గడియారం సెంటర్

<u>నల్లగొండ టౌన్, మార్చి 7 ప్రభాతవార్త</u>

హోలీ పండుగ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గడియారం సెంటర్‌లో పెద్ద ఎత్తున జరిగిన హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. డిజె పాటలతో, నృత్యాలతో తీన్మార్ డప్పులతో వయోభేదం లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనంద పారవశ్యంలో ఊగిపోయారు. కళాశాల విద్యార్థినిలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ ఎమ్మెల్యే కంచర్లతో కలిసి నృత్యాలు చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భరంగా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయాలకు గుర్తుగా ఇలాంటి పండుగలు చేసుకుంటారని, వసంత రుతువు ఆరంభంతో ఆహ్లదకరమైన ప్రకృతి వాతావరణం ఏర్పడుతుందని, కొత్త చిగుళ్లు వేసి ప్రకృతి రమణీయంగా మారుతుందని, కోయిల రాగాలతో ప్రకృతి పరవశించిపోతుందన్నారు. ఈ అద్భుతమైన ప్రకృతిని ప్రసాదించే వాతావరణంలో అందరూ సేద తీరాలని కోరారు. ఈ సందర్భంగా



నియోజకవర్గ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, పత్రికా జిల్లా ఇంచార్జిలు, ఎలక్ట్రానిక్ మీడియా ఇంచార్జిలు, వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థినిలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

<u>కొండమల్లేపల్లి,మార్చి7,ప్రభాతవార్త:</u>



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుర్రపుతండా గ్రామ పంచాయితి పరిధిలో ప్రతి ఆడపిల్ల కళ్యాణానికి సేవన్న పేరుతో 1016రూపాయలు,గ్రామ పంచాయితి పరిధిలో పుట్టే ప్రతి ఆడబిడ్డకి సేవన్నకానుకగా 1016రూపాయలు అందజేస్తానని గుర్రపు తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు రమావత్ సేవానాయక్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ ఆడపిల్ల అంటే కుటుంబానికి భారంకాదని, ప్రతి ఇంటి మహాలక్ష్మి అని అన్నారు. ఆడపిల్ల పుట్టగానే చంపివేయడం, బాల్యవివాహాలు లాంటివి రూపుమాపడానికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు.అదేవిదంగా వాటిపై అవగాహనా సదస్సులు ఏర్పాటుచేసి ప్రజలను చైతన్యవంతులను చేస్తానని అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా గుర్రపుతండా గ్రామ పంచాయితి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా హోళీ వేడుకలు

<u>నల్లగొండ టౌన్, మార్చి 7 ప్రభాతవార్త</u>



జిల్లా పోలీస్ కార్యాలయంలో హోళీ పండుగ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా, సంతోషంగా హోళీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అపూర్వరావు మాట్లాడుతూ ముందుగా జిల్లా ప్రజలందరికీ హోళీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరికీ హోళీ రంగుల పండుగ అందరికీ సంతోషం కలగాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కెఆర్‌కె ప్రసాదరావు, డిఎస్పీలు నరసింహారెడ్డి, సురేష్, రమేష్, సీఐలు చంద్రశేఖర్‌రెడ్డి, గోపి, ఆర్‌ఐలు నరసింహచారి, స్పర్జన్‌రాజ్, హరిబాబు, సంతోష్, శ్రీను, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ పండుగ వేడుకలు

<u>పెన్‌పహాడ్, మార్చి 7, ప్రభాతవార్త:</u>



మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో రంగుల పండుగ హోలీని మంగళవారం ప్రజలు చిన్న పెద్ద తేడాలేకుండా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు రంగులు చల్లుకొని హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనాజీపురం గ్రామంలో సర్పంచ్ చెన్ను శ్రీనివాస్‌రెడ్డి ఆద్వర్యంలో చిన్నలు పెద్దలు మహిళలు హోలీ వేడుకలు సంతోషంతో సంబరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ హోలీ పండుగ ప్రతి ఒక్కరు ఆనందోస్థావాలా మద్య జరుపుకునే పండుగని అన్నారు. ప్రతి ఒక్కరికి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆనందోత్సహాలతో హోలి సంబరాలు

<u>కొండమల్లేపల్లి,మార్చి7,ప్రభాతవార్త:</u>



మండల కేంద్రంలోని కోలుముంతలపాడు సర్పంచ్ రవినాయక్ గ్రామ పంచాయితి పరిధిలోని బిసి కాలనీవాసులతో కలిసి మంగళవారం ఘనంగా హోలీ సంబరాలను జరుపుకున్నారు.కాలనీవాసులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని హోళీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# కన్నుల పండుగగా శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

నిడమనూరు, మార్చి 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని ముప్పారం గ్రామంలోని శ్రీ అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవాన్ని మంగళవారం ఘనంగా భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా నిర్వహించారు. పురోహితులు వేదమంత్రాలతో స్వామి వారి కళ్యాణాన్ని ఎంతో నిష్టగా జరిపించారు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డిలు ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా ఆలయ పురోహితులు, ఆలయ కమిటీ సభ్యులు వారికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తాటి సత్యపాల్, వైస్ చైర్మన్ మెరుగు రామలింగయ్య, సర్పంచ్ అల్లం శ్రీను, ఎంపిటిసి భాస్కరి నాగేంద్ర నారాయణ, దేవాలయ చైర్మన్ మేరెడ్డి వెంకటరమణ, శివాలయం చైర్మన్ దరీబు లింగప్ప, నాయకులు బొల్లం రవి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ అంకతి వెంకటరమణ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన గురవయ్య, దేవస్థానం డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, యాదయ్య, కొండలు, దుర్గయ్య, గంగాధర్, పిఎసిఎస్ డైరెక్టర్లు కేశబోయిన జానయ్య, ఉపసర్పంచ్ కొండలు అలివేలు, మాజీ ఎంపిటిసి పాపయ్య,



సర్పంచ్‌లు రాంబాబు, శంకర్, నరేష్, ఉన్నం శోభ, మధు, వెంకటేశ్వర్లు, ఉపేందర్, కోటి, శివలింగం, శ్రీనయ్య, కాంతయ్య, ధన్‌పాల్‌రెడ్డి, ఈవో నవీన్‌కుమార్, గణపురం సత్యనారాయణ, బుర్రి పరమేష్, బత్తుల సుజయ్, మేకల అనిల్, నర్సింగ్ సురేష్, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా కనకదుర్గమ్మ 5వ వార్షికోత్సవం

మాడ్గులపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకుని దేవుని మన్ననలు పొందాలని తోపుచర్ల గ్రామ పురోహితులు బార్వాది వేణుగోపాలశర్మ అన్నారు. మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలోని కనకదుర్గమ్మ ఆలయంలో మంగళవారం కనకదుర్గమ్మ 5వ వార్షికోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ పురోహితులు బార్వాది వేణుగోపాలశర్మ అర్చకులు బార్వాది సతీష్‌శర్మ, మహేష్‌శర్మ, జగన్మోహనచార్యులు ఆధ్వర్యంలో గణపతిపూజ పుణ్యావచనం, నవగ్రహ మంటపరాదనము, నవగ్రహ హోమముతో పాటు కనకదుర్గమ్మకు అభిషేకం నిర్వహించి పుర్ణాహుభి, తీర్థప్రసాదం పంపణీ చేశారు. అనంతరం బ్యాండు వాయిద్యాలు భక్తజనసందోహం నడుమ అమ్మవారి ఊరేగింపును అంగరంగ వైభవంగా నిర్వహించారు. కనకదుర్గమ్మ 5 వార్షికత్సవం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలలో గ్రామపంచాయతీ సర్పంచ్ మంగ యాదగిరి, ప్రవాస భారతీయులు గడ్డం పురుషోత్తంరెడ్డి, గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కసిరెడ్డి భిక్షంరెడ్డి, కందుకూరి భాస్కరచారి, వనం హుస్సేన్, కరసాని హనుమరెడ్డి దంపతులు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన ఎరెడ్ల వెంకట్‌రెడ్డి కనకదుర్గమ్మ దేవాలయానికి కానుకగా ఆవుదూడను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కత్తి కనకారెడ్డి, గడ్డం శ్యాంసుందర్‌రెడ్డి, వేముల వెంకయ్య, గార్లపాటి సత్యనారాయణ, డా. శ్రీనివాస్‌రెడ్డి, వందనపు రాంమూర్తి, మారం వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నాగేష్, మారం శ్రీనివాస్, సంకలమద్ది మధుసూదన్‌రెడ్డి, ఎరెడ్ల సైదిరెడ్డి ,





గున్‌రెడ్డి సైదిరెడ్డి, గడ్డం లక్ష్మి, గున్‌రెడ్డి మణెమ్మ, లలిత, పాంపాటి శోభ, అచ్చమ్మ, సునీత , సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజల పాలిట శాపంగా మోడీ పాలన

పెన్‌పహాడ్, మార్చి 7, ప్రభాతవార్త:



పేద ప్రజల పాలిట మోడీ పాలన పెను శాపంగా మారిందని సీపీఐ జిల్లా కార్యదర్శి సభ్యులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు రావుల సత్యం, దేవ్లా నాయక్‌తో కలిసి విలేకర్లతో మాట్లాడారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన ఎనిమిది సంవత్సరాల కాలంలో అన్ని రకాల నిత్య జీవితావసర వస్తువుల రేట్లు మూడింతలు పెరిగాయని, మరి రైతు పండించిన పంటకు మూడింతలు ధర ఎందులు పెరగలేదని, కనీసం గిట్టుబాటు ధరకు చట్టబద్ధత చేయాలన్నా రైతులు కోరిన ఎందుకు చేయడం లేదని, ఢిల్లా నగర శివారులో సంవత్సరం పాటు నిరంతరంగా రైతులు ఉద్యమిస్తే 700 మంది రైతులు ఉసురు తీసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఈ నెల 26, 27 తేదీలలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ శాఖ కార్మిక సంఘం రాష్ట్ర స్థాయి విస్తృత కౌన్సిల్ సమావేశం జరగనున్నదని సూర్యాపేట జిల్లా నుంచి ఎంపిక చేయబడ్డ ప్రతినిధులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఐక్యమత్యాన్ని పెంపొందించేది హోలీ పండుగ

తుంగతుర్తి, మార్చి 7, ప్రభాతవార్త:



ప్రజల మధ్య సోదర భావంతో పాటు ఐక్యమత్యాన్ని పెంపొందించేది హోలీ పండుగని ఎంపీపీ గుండగాని కవితా రాములుగౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తన నివాసంలో హోలీ పండుగలో పాల్గొన్నారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ఈ హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సుఖశాంతులతో పాటు ఆనందం వెల్లి విరియాలని కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రజలు కులాలకు మతాలకు అతీతంగా చిన్న పెద్ద తారతమ్యం లేకుండా సంతోషంగా కేరింతలు కొడుతూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ పండుగను ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యల పట్ల ఖండన

నిడమనూరు, మార్చి 7 ప్రభాతవార్త

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బహుజన నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్‌గౌడ్‌పై భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీసీ ఉద్యోగుల సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు మండలి రవికుమార్, మొక్క పరశురాంగౌడ్‌లు పేర్కొన్నారు. అగ్రకుల, ఆధిపత్య దురహంకారంతో బీసీ నాయకుడిని అసభ్య పదజాలంతో ధూషించడమే కాకుండా చంపుతామని బెదిరించడం బహుజనుల గొంతు నొక్కడమేనన్నారు. ఉద్యమకారుడు చెరుకు సుధాకర్‌గౌడ్ ఇలాంటి బెదిరింపులకు భయపడే వ్యక్తి కాదని, మరొకసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే బహుజనులు తిరగబడతారని హెచ్చరించారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెంటనే పత్రికాముఖంగా బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## కన్నుల పండగగా పార్వతి రామలింగేశ్వరస్వామి కళ్యాణం

వేములపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:





వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో శ్రీ పార్వతి రామలింగేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున పార్వతి రామలింగేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. వేకువ జామునే తీరొక్క పుష్పాలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరణ చేశారు. దేవాలయ కమిటీ చైర్మన్ మేకల వెంకన్నజ్యోతిర్మయి ఆద్వర్యంలో శ్రీ పార్వతి రామలింగేశ్వరస్వామి వారి కళ్యాణానాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని కనులారా వీక్షించేందుకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు భారీగా తరలి వచ్చారు. శ్రీ పార్వతి రామలింగేశ్వరస్వామి కళ్యాణంలో 150మందికి పైగా జంటలు పాల్గొన్నారు. ఆలయ పరిసర ప్రాంతమంతా శివనామస్మరణంతో మార్మోగింది. కళ్యాణంలో పాల్గొన్న జంటలకు దేవాలయ కమిటీ చైర్మన్ మేకల వెంకన్నజ్యోతిర్మయి శాలువాలు కప్పి సన్మానించారు. భక్తులకు అవసరమైన వాటర్ ప్యాకెట్లు, పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పేరాల కృపాకర్‌రావు వేదపండితులు సతీష్‌శర్మ, మనీశర్మ, దేవాదాయ ధర మ్రదాయ శాఖ అధికారులు మృత్యుంజయశాస్త్రి, రమేష్‌మూర్తిటి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మేక దేవరాజ్, కోల పాపయ య్య, ఎంపిటిసి మేక లలితరవి, పోశయ్య, వెంకటనారాయణ, రామాంజనేయులు, గురువరావు, చెరుకుపల్లి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్గే మునీశ్వర్ యువసేన ఆధ్వర్యంలో చలివేంద్రం

వేములపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:



వేములపల్లి మండల కేంద్రంలోని బస్‌స్టాఫ్ ఆవరణలో మునీశ్వర్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామపంచాయతీ సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చేపోయే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉగ్గే మునీశ్వర్, మండల బంధు రైతు సమితి అధ్యక్షుడు మాలి శంకర్‌రెడ్డి, టిఆర్ఎస్‌వి మండల ప్రధాన కార్యదర్శి తర్రి చరణ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జడ మట్టయ్యయాదవ్, టిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు హరికృష్ణ, అశోక్, అశోక్, బన్నీ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డిని విమర్శించే అర్హత పున్న కైలాస్‌కులేదు

కట్టంగూర్, మార్చి 7 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేయడంతో పాటు మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే స్థాయి, అర్హత కాంగ్రెస్ నేత పున్న కైలాష్‌కు లేదని కట్టంగూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదు పర్యాయాలు శాసనసభ్యులుగా, మంత్రిగా, పార్లమెంట్ సభ్యునిగా గత 30 సంవత్సరాలుగా పనిచేస్తూ ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు రాష్ట్ర అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేసిన ఘనత కోమటిరెడ్డి వెంకటరెడ్డిది అన్నారు. ప్రజా ప్రతినిధిగా అభివృద్ధి చేయడంతో పాటు వ్యక్తిగతంగా వేలాది కుటుంబాలకు ఆపద సమయాల్లో ఆదుకొని కాంగ్రెస్ కార్యకర్తలతోపాటు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న వ్యక్తి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. అలాంటి వ్యక్తిపై స్థాయి మరిచి అనుచిత వ్యాఖ్యలు చేయడం డబ్బు కోసమే అన్నారు. ఎవరి వద్దో ప్యాకేజీలు



తీసుకుని కోమటిరెడ్డి లక్ష్యంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన కైలాష్ తక్షణమే క్షమాపణలు చెప్పని పక్షంలో కాంగ్రెస్ కార్యకర్తలు, కోమటిరెడ్డి అభిమానులు ఊరుకోరన్నారు. ఈవిలేకరుల సమావేశంలో వార్డు సభ్యులు కాపుగంటి గోపి, నాయకులు చెరుకు రామన్న, నిమ్మల యాదయ్య, ఉట్కూరు శీను, ఏనుగు సైదులు, చింతల కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా హోళి సంబరాలు

కట్టంగూర్, మార్చి 7 ప్రభాతవార్త

మండలవ్యాప్తంగా హోళి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, యువత, పెద్దవయస్సు వారు, మహిళలు, పురుషులు అనే తారతమ్యంలేకుండా ఉత్సాహంగా హోళి సంబరాలను నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్‌లు వేర్వేరుగా మాట్లాడుతూ కుల,మత బేధాలకతీతంగా నిర్వహించుకునే పండుగ హోళి పండుగ అన్నారు. ఈ పండుగను ప్రజలు మండలవ్యాప్తంగా ఆనందోత్సవాలతో జరుపుకున్నారన్నారు. డిండిలో... డిండి పట్టణంతోపాటు మండలవ్యాప్తంగా పలు వీధుల్లో ప్రజలు హోళి వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. మంగళవారం హోళి సెలవు కావడంతో మహిళలు, యవకులు, చిన్నారులు, పెద్దలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని హోళి సంబరాలు నిర్వహించారు. పట్టణంతోపాటు పలు గ్రామాల్లో ఘనంగా రంగులు చల్లుకుని ఆనందోత్సవంతో గడిపారు. రంగుల హోళి రంగోలి హోళిపండుగను కులమతాలకతీతంగా, చిన్నా పెద్దతేడా లేకుండా మండలవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. డిండిలోని



రాజీవ్‌గాంధీ చౌరస్తా వద్ద హోళి సంబరాలను ఘనంగా నిర్వహించారు. పట్టణ ఎస్ఐ దేరంగుల సైదులును పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయపార్టీల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి హోళి శుభాకాంక్షలు తెలిపారు. ఈవేడుకల్లో మత్స్యశాఖ సొసైటీ చైర్మన్, టిఆర్ఎస్ మండల నాయకులు మేకల కాశన్న, ఎంపిటిసి బుసిపాక వెంకటయ్య, వార్డ్ మెంబర్ బాలయ్య, బిఆర్ఎస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎంఏ కలీం, బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు గుర్రం సురేష్, బద్దెల తిరుపతయ్య, వార్డ్ మెంబర్ నరేష్, మేడమోని నిరంజన్ పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీని కలిసిన రాకేష్

డిండి, మార్చి 7 ప్రభాతవార్త



కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, ఎంపి రాహుల్‌గాంధీ లండన్ పర్యటనలో ఉండగా డిండి మండలకేంద్రానికి చెందిన బిక్కుమండ్ల రాకేష్ తన కుటుంబసభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. రాహుల్‌గాంధీ లండన్ పర్యటనలో భాగంగా ప్రవాస భారతీయులు ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రవాస కాంగ్రెస్ యువజన విభాగం ఉపాధ్యక్షులు బికుమాండ్ల రాకేష్ తన కుటుంబ సభ్యులతో రాహుల్ గాంధీని మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రానికి చెందిన రాకేష్ 15 సంవత్సరాల క్రితం లండన్ ఉద్యోగ వెళ్లి ఐటీ మేనేజర్‌గా పనిచేస్తూ అక్కడే నివాసం ఉంటున్నారు. అనంతరం బ్రిటిష్ పార్లమెంట్ భవనంలో పార్లమెంట్ అధ్యయనంపై జరిగిన సమావేశంలో రాహుల్‌గాంధీతో పాల్గొన్నారు. ఈసందర్భంగా భారతదేశంలో జరిగిన హాత్ జోడో యాత్ర ద్వారా అనేక సమస్యలను గుర్తించినట్లు తెలిపారు. కాలినడక ద్వారా వివిధ ప్రదేశాల్లో వెళ్తున్న సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి వచ్చాయని రాహుల్‌గాంధీ ఈ సందర్భంగా పేర్కొన్నట్లు రాకేష్ తెలిపారు. రాకేష్ తన కుటుంబ వివరాలు అడిగి తెలుసుకున్నారని, రాహుల్‌గాంధీని కలవడంపై రాకేష్ కుటుంబం ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.

## హోళీసంబరాలతో హోరెత్తిన దేవరకొండ



•దేవరకొండ,మార్చి 7,ప్రభాతవార్త:

హోళీ పండుగ సందర్భంగా మంగళవారం దేవరకొండ పట్టణంలో చిన్నాపెద్ద తేడాలేకుండా హోళీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాల మధ్య రంగుల హేళి హోళీ జరుపుకుని, శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువకులు, పిల్లలు నృత్యాలు చేస్తూండగా డిజె పాటలతో డప్పులతో దేవరకొండ పట్టణం దద్దరిల్లింది. ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ హోదాలు మరిచి రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. జెడ్‌పిటిసి మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు శిరందాసు కృష్ణయ్యలు ఆనందంగా అందరితో వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయాలకు గుర్తుగా ఇలాంటి పండుగలు చేసుకుంటారని, వసంత ఋతువు ఆరంభంతో ఆహ్లాదకరమైన ప్రకృతి రమణీయంగా మారుతుందని , కోయిల రాగాలతో ప్రకృతి పరవశించిపోతుందని ఈ అద్భుతాన్ని ప్రసాదించే వాతావరణంలో అందరూ సేదతీరాలని కోరుతూ పట్టణ ప్రజలకు హేళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేమురాజు, నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, పొట్ట మధు, పాత్లవత్ లక్ష్మణ్, హరికృష్ణ, హరిదాస్, పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ మోహన్‌రావు

తుంగతుర్తి, మార్చి 7, ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేడు మండల కేంద్రంలోని రామాలయం ప్రాంగణం ముందు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించే సభాస్థలాన్ని మంగళవారం అదనపు కలెక్టర్ మోహన్‌రావు పరిశీలించారు. సభ ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎలాంటి లోటు పాట్లు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వారి వెంట సీఐ నాగార్జునగౌడ్, ఎస్ఐ డానియల్, ఏపీఎం నర్సయ్య, సీసీ యాదగిరి, ఐకేపీ సిబ్బంది, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, కటకం వెంకటేశ్వర్లు, ముత్యాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ పండుగ సంబరాలు

నూతనకల్, మార్చి 7, ప్రభాతవార్త:



మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో హోలీ పండుగ సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువతి యువకులు పెద్దలు కులమతాలకతీతంగా ఒకరికి ఒకరు రంగులను పూసుకుని హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, యువజన సంఘాల నాయకులు, మహిళలు, బాలబాలికలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నకిరేకల్‌లో మహిళా దినోత్సవ కార్యక్రమం

కట్టంగూర్, మార్చి 7 ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవమును పురస్కరించుకొని, నకిరేకల్ నియోజకవర్గంలో నియోజకవర్గస్థాయి మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నకిరేకల్ మండలంలోని సువర్ణ ఫంక్షన్ హాల్ మూసి రోడ్ నందు ఉదయం 11.00గంటలకు ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ పొరెండ్ల సునీత, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరవుతారని, మండలానికి సంబంధించిన ప్రజాప్రతినిధులు, సమభావన, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు, మహిళా ప్రభుత్వ ఉద్యోగులంతా తప్పకుండా హాజరుకావాల్సిందిగా కోరారు.

## ఘనంగా హోళీ వేడుకలు

బీబీనగర్, మార్చి 7 ప్రభాతవార్త



బీబీనగర్ మండల వ్యాప్తంగా మంగళవారం హోళీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం రాత్రి కామ దాహనం అనంతరం మంగళవారం ఉదయం హోళీ వేడుకలను నిర్వహించారు. ఒకరికి ఒక్కరు రంగులు చల్లుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేడుకల్లో చిన్నా, పెద్దా, తేదా లేకుండా సంబూరాల్లో మునిగిపోయారు. హోళీ వేడుకల సందర్భంగా మండల వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు.

# చౌటుప్పల్‌లో ఘనంగా ఘనంగా హోళీ వేడుకలు

చౌటుప్పల్, మార్చి 7 (ప్రభాతవార్త)

చౌటుప్పల్ మండల వ్యాప్తంగా మంగళవారం హోళీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వసంత రుతువును ఆహ్వానిస్తూ వయో, లింగ భేదం లేకుండా వివిధ రకాల రంగులు, ద్రవాలతో హోళీ వేడుకలను కన్నుల పండువగా జరుపుకున్నారు. సోమవారం రాత్రి కాముడు కాల్చారు. స్థానిక బొడ్రాయి వద్ద మున్సిపల్ చైర్మన్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కాముడు కాల్చారు. చౌటుప్పల్ కచ్చీరు(రచ్చబండ) వద్ద నిర్వహించిన హోళీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదే విధంగా స్థానిక సీతారామచంద్ర స్వామి ఆలయం ముందు స్నేహ యూత్ ఆధ్వర్యంలో ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని చేపట్టి హోళీ వేడుకలను నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, 11వ వార్డు కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, మాజీ జెడ్పీటీసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఓరగంటి రాజేందర్‌గౌడ్, వరగంటి మహేందర్, ఊడుగు వెంకటేశం, ఎండి.వసీమ్, తాడూరి పరమేష్, గోశిక నర్సింహ, బొబ్బిళ్ల సుభాష్, పాశం రామరాజు, చింతల తిరుమల్‌రెడ్డి, అమరేందర్, చింతకింది రమేష్, పబ్బు సత్యం తదితరులున్నారు. చింతల తిరుమల్‌రెడ్డి, డాకోజు శ్రీనివాస్, వెంకటేశం, నాగరాజుతో పాటు పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు. అదే విధంగా రత్నానగర్, హనుమాన్‌నగర్‌లో హోళీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో ఒకరిపై ఒక్కరు రంగులు వేసుకుంటూ ఆటా.. పాటలతో హోళీ వేడుకలను నిర్వహించారు.



అదే విధంగా వలిగొండ రోడ్డులోని కెసిఆర్ కాలనీలో లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన హోళీ వేడుకల్లో ఆర్‌సి దాచేపల్లి ప్రకాష్‌గుప్తా, డిసి బెంబర్స్ గోశిక కరుణాకర్, నాంపల్లి రమేష్, పోలోజు శ్రీనివాసచారి, ఉప్పు ఆంజనేయులు, ఎండి.అక్బర్ పాషా, కామిశెట్టి చంద్రశేఖర్, సిలివేరు మంగయ్య, తిరందాసు జగన్, భాస్కర్‌గుప్తా, దాచేపల్లి శ్రీనివాస్, సూరోజు సత్యనారాయణ, అయ్యాదపు ప్రతాప్‌రెడ్డి, పోలోజు రాజుచారి, వనం రాజు, మహిళా ప్రతినిధులు దాచేపల్లి లక్ష్మీ, మొదుగాల సాహితీ, నాంపల్లి సంగీత, పోలోజు శ్రీలత, ఉప ఉప సరిత, కాసుల సరస్వతి, చింతల కరుణ, తిరందాసు పవిత్ర, సూరోజు శోభారాణి తదితరులున్నారు.

# ఘనంగా స్వర్గీయ మధవరెడ్డి 23వ వర్ధంతి వేడుకలు

బీబీనగర్, మార్చి 7 (ప్రభాతవార్త)



ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి 23వ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఘట్‌కేసార్ మండలంలోని మాధవరెడ్డి స్థూపానికి జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ మంత్రి ఉమామాధవరెడ్డిలు పూలమాలలు వేసి నివాళుల అర్పించారు. అనంతరం బీబీనగర్ మండలంలోని మాధవరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమాల్లో సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, గూడూరు సర్పంచు గడ్డం బాల్‌రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి.సలీం ఖాన్, జల్లి అంజయ్య, ఆముదాల పాండు, మోహన్‌రెడ్డి తదితరులున్నారు.

# 52వ జాతీయ భద్రతా వారోత్సవాలు

బీబీనగర్, మార్చి 7 (ప్రభాతవార్త)



52వ జాతీయ భద్రతా వారోత్సవాల సందర్భంగా మంగళవారం హెచ్‌ఐటిఇఎస్-ఎన్‌సిసి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, హైద్రాబాద్, డిపార్టమెంట్ ఆఫ్ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ సహకారంతో, బీబీనగర్‌లోని ఎయిమ్స్‌లో కన్‌స్ట్రక్షన్ సైట్ ఆఫీస్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఎయిమ్స్ ఇడి డా॥వికాస్ బాటియా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్త దాతలకు సర్టిఫికేట్లను అందజేశారు. కార్యక్రమంలో మెడికల్ సూపరిండెంట్ డా॥ నీరజ్ అగర్వాల్, హెచ్‌ఐటిఇఎస్-ఎన్‌సిసి సిబ్బందికి చెందిన 48 మంది దాతలు రోగి ప్రాణాలను కాపాడేందుకు తమ విలువైన రక్తాన్ని దానం చేశారు.

# సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

చింతపల్లి,మార్చి7,(ప్రభాతవార్త):



తిదేడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం ఆలయంలో గుట్టమీద సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిదేడు సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ ధరణిపతి రమణారావు , మాజి సర్పంచ్ దాసరి శ్రీనివాస్‌యాదవ్,కొరివి యాదగిరి, మన్రు శ్రీదేవి ప్రభాకర్‌రావు, కలగోని రాజశేఖర్, మన్రు పాండురంగారావు, తిరుమని పాపయ్య, గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

.. ప్రవీణవెంకట్‌రెడ్డి



చింతపల్లి,మార్చి7,(ప్రభాతవార్త):

ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి,వాటిని సంరక్షించాలని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటిచైర్మన్ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి అన్నారు.అంతర్జాతీ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి మహిళ విద్యార్థినిలు ఎంపి జోగినపల్లి సంతోష్‌కుమార్ చేపట్టిన గ్రీన్ ఛాలెంజ్‌లో పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు.

# ఘనంగా స్వర్గీయ మధవరెడ్డి 22వ వర్ధంతి వేడుకలు

చౌటుప్పల్, మార్చి 7 (ప్రభాతవార్త)

స్వర్గీయ హోం శాఖా మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి 23వ వర్ధంతి వేడుకల సందర్భంగా మంగళవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో ఉన్న మాధవరెడ్డి కాంస్య విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పూలమలాలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి మాధవరెడ్డి చేసిన సేవలను ప్రస్తుతించారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, సామిడి రాఘవరెడ్డి, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, నాయకులు చిన్నం ఆలరాజు, జాల మల్లేశం, కంది లక్ష్మారెడ్డి, నల్ల అంజయ్య, ఊదరి నర్సింహ, కాటెపల్లి శేఖర్, చెవ్వగోని వెంకటేశం, గోశిక రవి, చెన్నగోని నర్సింహ తదితరులున్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో మాధవరెడ్డి వర్ధంతి వేడుకలు

చౌటుప్పల్, మార్చి 7 (ప్రభాతవార్త)



టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో మాధవరెడ్డి వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన స్థూపానికి, చిత్ర పటానికి, ఆర్టీసి బస్టాండ్‌లోని ఆయన కాంస్య విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ ప్రాంత అభివృద్ధికి మాధవరెడ్డి చేసిన సేవలను ప్రస్తుతించారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఎండి.హన్నుబాయి అధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో సిలువేరు నర్సింహ, నల్ల పర్వతాలు, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, మారగోని అశోక్, ముత్యాల పాపిరెడ్డి, తడక కోటేశ్వర్ తదితరులున్నారు. అదే విధంగా దండుమల్కాపురంలోని మాధవరెడ్డి 23వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి గ్రామ వార్డు సభ్యులు దేప శ్యామ్, జింక ముత్యం , ఎండి.జహంగీర్, మెగిలి రాజిరెడ్డి, సిలువేరు శేఖర్, గుర్రం అంజయ్య, దౌడి లింగస్వామి, చందుపట్ల సాయి తదితరులున్నారు.

# మొల్ల విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 7 (ప్రభాతవార్త)



కెతొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ విగ్రహావిష్కరణ ఈ నెల 13న నిర్వహించడం జరుగుతుందని నారాయణపురం కుమ్మరి సంఘం అధ్యక్షులు చిలువేరు అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం విగ్రహావిష్కరణకు సంబంధించిన కరపత్రాలను సంఘ o ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతంలోని రామాయణంను తెలుగులోకి అనువదించి మనకు అందించిన మొల్లను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అతే కాకుండా కుమ్మరి కులానికి చెందిన మొల్ల విగ్రహాన్ని నారాయణపురం మండలంలో ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, అధిక సంఖ్యలో కులస్తులు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం ప్రధాన కార్యదర్శి చిలువేరు సంజీవ, ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి గాలయ్య, కోశాధికారి చిలువేరు భిక్షం, గౌరవ సలహాదారులు చిలువేరు అంజయ్య, భిక్షం, వీరేశం, శంకర్, వెంకటేశం,

# నియోజకవర్గ ప్రజలకు హోలి పండుగ శుభాకాంక్షలు

## అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి సంతోషంగా సాగాలనే సందేశాన్ని హోలి పండుగ ఇస్తుంది

*నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం*

నకిరేకల్, మార్చి 7, ప్రభాతవార్త: హోలి పండుగను పురస్కరించుకొని నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయం నుండి మెయిన్ సెంటర్ వరకు నాయకులకు, అభిమానులకు, కార్యకర్తల నడుమ భారీ ర్యాలీతో బయలుదేరి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ రంగుల వసంతోత్సవం ప్రజల్లో కొత్త ఉత్తేజాన్ని నింపాలని ఆకాంక్షించారు. సంతోషం, ఔనత్యం, ఉల్లాసం, ఆనందాల పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఉత్సాహాన్ని, కొత్త శక్తిని శాంతి సౌఖ్యాలు నింపాలని, ఆనందకరమైన, సురక్షితమైన రంగుల హోలీ జరుపుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో పండుగలకు ప్రాధాన్యత పెరిగిందని, అన్ని వర్గాల ప్రజలు పండుగలను సుఖసంతోషాలతో జరుపుకుంటున్నారు. తెలంగాణ అన్ని మతాలు, వర్గాల కలయికగా భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రదర్శిస్తోందని హోలీ కూడా కులమతాలకు అతీతంగా ప్రజలంతా సంతోషంగా జరుపుకోనే పండుగ అని వెల్లడించారు. శాంతియుతంగా జరుగుతున్న వేడుకలో అధికారుల అతిఉత్సాహంతో తమ వెంట వచ్చి ప్రజలను ఇబ్బందులు గురిచేయడం సరికాదన్నారు. ప్రతిదానికి సమాధానం చెప్పే రోజుల దగ్గరకు వచ్చాయి అని తెలిపారు. ఈకార్యక్రమంలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, స్థానిక కౌన్సిలర్లు, మండలాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్

*దేవరకొండ,మార్చి7,ప్రభాతవార్త:*



మండలంలోని దుబ్బతండ గ్రామపంచాయితికి చెందిన మూడావత్ బాలు(45) అనారోగ్యంతో మృతిచెందాడు.వారిది పేదకుటుంబం కావడంతో స్థానిక సర్పంచ్ ఇస్లావత్ చంద్రీ లక్ష్మణ్ విషయం తెలుసుకుని మృతుడు బాలు అంత్యక్రియలకు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. కుటుంబసభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యం కలిగించారు.ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.

## రామలింగేశ్వరుని మాసకళ్యాణం

*నార్కట్‌పల్లి, మార్చి 7 ప్రభాతవార్త*



ప్రసిద్ధశైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా స్వామి అమ్మవార్ల మాస కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.అర్చకుల వేదమంత్రోచ్ఛరణలు, భక్తుల పంచాక్షరీ నామాల నినాదాల మధ్య స్వామి వారి కళ్యాణమహోత్సవం శాస్త్రోక్తంగా వైభవంగా నిర్వహించారు.కళ్యాణ ఘట్టాలను వివరిస్తూ అత్యంత మనోహారంగా ఆద్యంతం ఆధ్యాత్మికవాతావరణంలో భక్తులు పరవశించి పోయారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన హోళీ సంబరాలు

*నార్కట్‌పల్లి మార్చి 7 ప్రభాతవార్త*



చెడు పై మంచి గెలుపును సూచించే రంగుల కేళి హోళి పండుగను మండలంలో ఘనంగా జరుపుకున్నారు.చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ మండల ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలు శాంతియుత వాతావరణంలో పండుగను ఆరోగ్యకరంగా జరుపుకోవాలని, రసాయనాలు కలిసిన రంగులను వాడి అనారోగ్యం పాలు కావద్దని ఆయన అన్నారు.ఈ సందర్భంగా మండల యువత, స్థానిక నాయకులతో ఆయన ఆనందోత్సాహాలతో హోళి పండుగను జరుపుకున్నారు.కార్యక్రమంలో మండల నాయకులు, యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సుభిక్షంగా ఉండాలి..

*నార్కట్‌పల్లి, మార్చి 7 ప్రభాతవార్త*

చెడుపై మంచికి గెలుపుకు చిహ్నంగా జరుపుకునే హోళీ పండుగతో సమాజంలో ఉన్న చెడుపై మంచి గెలిచి అందరూ సుభిక్షంగా ఉండాలని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.మంగళవారం హోళీ పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ప్రజలతో మమేకమై హోళీ సంబరాల్లో పాల్గొన్నారు.మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రం అన్ని రంగాలలో కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచి బంగారు తెలంగాణ సాధనకు తోడ్పడాలని ఆయన కోరారు.కార్యక్రమాలలో పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ జాతర మహోత్సవంలో వాటర్ ప్యాకెట్లు పంపిణీ

*మోతె, మార్చి 7, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వార్ల జాతర సందర్భంగా అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి ఆధ్వర్యంలో మంగళవారం వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. భక్తుల దాహార్తిని తీర్చేందుకు అయ్యప్ప దీక్ష ప్రసార సమితి ఆధ్వర్యంలో వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వచ్చిన భక్తులు సమితి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుంట నారాయణరెడ్డి, మండల అధ్యక్షులు అప్పల లక్ష్మయ్య, కోశాధికారి గుండ్లపల్లి నాగేశ్వరరావు, చారి, ప్రద్యుమ్నారెడ్డి, కారింగుల కాశయ్య , గురిజాల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతమ్మ దేవతకు బోనాలు సమర్పణ

*మోతె, మార్చి 7, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో తిరుపతమ్మ జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభ నుండి ఏర్పాటు చేసి గ్రామంలో పెద్ద ఎత్తున మహిళలు బోనాలు తయారుచేసి డప్పు చప్పులతో గ్రామంలో ఊరేగుతూ, దేవాలయం వద్దకు చేరుకొని, అమ్మవారికి మూడు ప్రదక్షిణలు చేసి అనంతరం దేవతకు బోనాలు సమర్పించారు. అమ్మవారికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు బోనాలు సమర్పించారు. దీంతో గ్రామంలో సందడి నెలకొంది. వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. జాతర సందర్భంగా వివిధ గ్రామాల నుండి బంధువులు రావడంతో కుటుంబ సభ్యులు బంధువులతో సందడి చేశారు.

## ఘనంగా హోలి సంబరాలు

*గుర్రంపోడ్, మార్చి 7, ప్రభాతవార్త:*



గుర్రంపోడు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో కుల,మతాలకతీతంగా రంగులు పూసుకుంటూ హోలి పండుగను చిన్నలు, పెద్దలు ఘనంగా జరుపుకున్నారు. కల్మషం లేని మనసుతో మనస్ఫూరిత బతుకులలో కొత్త రంగులను జల్లుకుంటూ రంగోలి పండుగ జోరుగా నిర్వహించారు. చిన్నారులు కోలాటాలు, చప్పట్లు కాముని పాటలతో హోలి సంబరాలు ఒకరిపై ఒకరు రంగులు పూసుకుంటూ హోలి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఘనంగా హోలీ సంబరాలు

*అర్వపల్లి, మార్చి 7, ప్రభాతవార్త:*



జాజిరెడ్డిగూడెం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హోలీ సంబరాలలో జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ దంపతులు, పర్సాపల్లి సర్పంచ్ పుప్పాల శేఖర్, టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు దబ్బేటి యాదగిరి, ఎపఖోయిన రాంబాబు, ఆవుల మధు, బానోతు సైదులు, జీడి ఉపేందర్, సోనబోయిన వెంకన్న, మధు, నరేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ



*అర్వపల్లి, మార్చి 7, ప్రభాతవార్త:*

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో హోలీ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్ చిన్నారులతో కలిసి హోలీ వేడుకలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కోమటిరెడ్డితో సంబరాలు

నార్కట్‌పల్లి, మార్చి 7 ప్రభాతవార్త



భువనగిరి పార్లమెంటు సభ్యులు, స్టార్ క్యాంపెయినర్ మండల వాసి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి హోలీ సంబరాలను జరుపుకుని శుభాకాంక్షలు తెలిపారు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు. నార్కట్‌పల్లి మరియు చిట్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, గుడిపాటి లక్ష్మీనర్సింహ్మా, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డె భూపాల్ రెడ్డిలు కోమటిరెడ్డిని కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

# వడ్డీలేని రుణాల అందజేత

నార్కట్‌పల్లి,మార్చి 7 ప్రభాతవార్త

మహిళా దినోత్సవ కానుకగా తెలంగాణ ఆడపడుచులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణాల నిధులను విడుదల చేసి వారు మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా నార్కట్‌పల్లి మండలంలోని మహిళా సంఘాల బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి లోన్స్ యొక్క వడ్డీ మాఫీ 3.65 కోట్ల రూపాయలను నేడు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేతుల మీదుగా విడుదల చేయనున్నట్లు ఏపీఎమ్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని బొబ్బలి వనజ గార్డెన్‌లో మహిళాదినోత్సవ వేడుకలలో భాగంగా నిధులను విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. అన్ని మహిళా సంఘాలవారు కార్యక్రమానికి హాజరయి

## బాయిజమ్మ స్థాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం

బెల్లంపల్లి, ప్రభాతవార్త



దేశమంతా ఆనంద ఉత్సావాల మధ్య జరుపుకునే హోలి అనే రంగుల పండుగ రోజు కూడా బాయిజమ్మ స్థాయి సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో అన్నదాన మహత్తర కార్యక్రమం జరిగింది. బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు డాక్టర్ రామయ్య, వాడాయ్ మదునా బాయి, యం.డి సజ్జుబేగం, నలువల సురేష్ సహకారంతో గర్భిణులకు బాలింతలకు, రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని, గర్భిణిలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం వల్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మండలాలకు, పల్లెలకు చెందిన గర్భిణిలు, బాలింతలు, అనారోగ్య బాధితులు పండుగ పుటైనా హోలి రోజు బెల్లంపల్లి కమ్యూనిటి హెల్త్ సెంటర్‌కు రాగం వైద్యం అనంతరం వారికి ఆహారానికి ఇబ్బంది కలగకుండా మధ్యాహ్న భోజనం అందించడం పండుగ పూట ఎంతగానో ఆనందాన్ని ఇచ్చిందని బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి ఆనందం వ్యక్తం చేశారు. ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సేవకులు ఇగురపు బాస్కర్, ఏనుగు హేమలత, డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది, మీడియా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ వేడుకలు

మిర్యాలగూడ క్రైం,మార్చి 7 ప్రభాతవార్త

హిందువులు సంప్రదాయబద్ధంగా జరుపుకునే హోలి పండుగ మంగళవారం మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా అనందోత్సవాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు వివిధ రాజకీయ పక్షాల నాయకులు, స్నేహితులు, బంధువులు, చిన్న పెద్ద తేడా లేకుండా పరస్పరం రంగులు చల్లుకొని అనంద వ్యక్తం పరిచారు. గిరిజనులు సంప్రదాయబద్ధంగా మిర్యాలగూడ బస్టాండ్ వద్ద బంజారా మహిళలతో కలిసి హోలీ సంప్రదాయ నృత్యం చేసి సంతోషం వ్యక్తం చేశారు. టిఎన్‌జిఓ,ఎల్‌ఐసి, బిసి ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు హోలి సంబరాల్లో మునిగితేలారు. డిఎస్‌పి వెంకటగిరి అధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు. సంబరాల్లో మాజీ శాసనమండలి



చీఫ్‌విప్ ధీరావత్ భారతీరాగ్యానాయక్, అకిలభారత బంజారా సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ధీరావత్ సై గులాబ్‌నాయక్, మాలోతు దశరథనాయక్, రవితేజనాయక్, సందీప్, భీమాల్లనాయక్, రాజునాయక్, హరినాయక్, బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సరాల వెంకన్నయాదవ్, నల్లమేల వెంకయ్యముదిరాజ్, గుడిపాటి కోటయ్యయాదవ్, సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్, బిసి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు





ఖమ్మపాటి శ్రీనివాస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి కోల సైదులుముదిరాజ్, పందాల మదన్‌మోహన్, రజక సంఘం నాయకులు ఎర్రబెల్లి దుర్గయ్య, సుధాకర్, బండారు చంద్రశేఖర్, తోట యోగేందర్ మురళి, జంగా లక్ష్మణ్‌యాదవ్, మారం శ్రీనివాస్, సైదులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం హోలి సంబరాల్లో డిఎస్‌పి వెంకటగిరి, ఒన్‌టౌన్ సిఐ రాఘువేంద్ర, ఎస్‌ఐలు సుధీర్‌కుమార్, కోటేష్, సైదిరెడ్డి , కృష్ణయ్య, శివతేజ, హెడ్‌కానిస్టేబుల్ మీసాల వెంకటేశ్వర్లు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని ఇందిరమ్మకాలనీలో కావలి వెంకన్న అధ్వర్యంలో ఘనంగా హోలి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణముదిరాజ్, ఉపేందర్, కనకయ్యయాదవ్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఆక్రమించుకున్న భూములపై ఉన్నత అధికారులతో విచారణ జరిపించాలి

**-విబిప పార్టీ జిల్లా అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ డిమాండ్**

జన్నారం, ప్రభాతవార్త :

అక్రమంగా ఆక్రమించుకున్న భూములపై ఉన్నత అధికారులతో విచారణ జరిపించాలని విబిప పార్టీ జిల్లా అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. మంగళవారం రోజున జన్నారం మండల కేంద్రంలో గవ్వల శ్రీకాంత్ మాట్లాడుతూ జన్నారం మండల పరిధిలోని పలు గ్రామాలలోని ప్రతి ఒక్క చెరువు, కుంటలు శిఖంలు ఎస్సిలకు ఇచ్చిన భూములు కబ్జాకు గురైనాయని వీటిపై ఉన్నత ప్రత్యేక అధికారులను కమిటీగా నియమించి పూర్తి స్థాయిలో విచారణ జరిపితే వాస్తవాలు బయటపడుతాయని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు సమర్పించిన స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం వరకు సోషల్ మీడియా ద్వారా వినతి పత్రాలు స్పీడ్ పోస్టుల ద్వారా పంపిన రెవెన్యూ అధికారు అవినీతిని వివరించిన కేవలం బదిలీ చేయడం అధికారల వద్ద మాముళ్లు తీసుకోని వదిలి పెట్టడం బంధువల పెర, కులం పెర పై అధికారులు, నాయకులు కాపాడటం రోజు జరుగుతూనే ఉంది. మండల పరిధిలోని దాదాపు అన్ని చెరువులు కబ్జాకు గురైనవి కాబట్టి గురైన చెరువులతో పాటు కడం కినల్ పరిధిలో ఉన్న భూములు ఎవరి ఆధీనంలో ఉన్నాయో అదే విధంగా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వెనుక ఉన్న చెరువు, కుంట, భూమి, వడ్డెపల్లి చెరువు గుట్టలు బోర్లు



ఏవిధంగా పట్టాలు అయినాయి. ఈ చెరువులతో పాటు ఇంక ఎన్ని ఎంత భూమి ఉంది. ఎవరి ఎవరెవరి కబ్జాలో ఏ అధికారి చేశారో గత ముప్పై నుండి నలభై సంవత్సరాల వరకు పూర్తి సామగ్రా విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల జిల్లా నాయకులు పవర్ దినేష్, తిరుపతి, నర్సయ్య, లింగన్న, కండ్లే దుబ్బయ్య, రాజయ్య పాల్గొన్నారు.

## ఆనందోత్సవాల మధ్య హోలి వేడుకలు

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



లక్షెట్టిపేటలో హోలి వేడుకలను ఆనందోత్సవాల మధ్య మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే మహిళలు ఉత్సాహంగా పాల్గొని రంగులు చల్లుకున్నారు. పాత్రికేయులు, వ్యాపారులు బైక్‌లపై తిరుగుతూ ప్రముఖలను కలుస్తూ రంగులు చల్లి సంబరాల్లో మునిగితేలారు. ఈ వేడుకల్లో లక్షెట్టిపేట ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షుడు మైలారపు శ్రీనివాస్, పాత్రికేయులు రాయించు రమేష్, గడికొప్పుల రమేష్, చింద చంద్రశేఖర్, మాదాని కృష్ణ, కుడెల్లి వరుణ్, ఒరగంటి సత్యనారాయణ, ఎల్తపు తిరుపతి, గంధం సత్యనారాయణ, కుషనపల్లి సత్యనారాయణ, పెట్టెం నరేష్, సత్యం చిలువేరు ప్రేమపార్, దాసరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి రామనన కాలనీలో హోళి సంబరాలు

మందమర్రి, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో హాలి సంబరాలు ఘనంగా నిర్వహించారు. మందమర్రి రామన్ కాలనీ వాసులు హోలి పండుగ సంబరాల్లో ఒకరికి ఒకరు రంగులు పూసుకొని, మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. నిత్యం ఎల్లవేళాల ఎప్పుడు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. హోలి సంబరాలలో చిన్నారులు, పెద్దలు అందరూ కలిసి చిందులు వేశారు. ఒకరికి ఒకరు కాలనీ వాసులు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# పురుషులతో సమానంగా సేవ చేయాలన్నదే లక్ష్యం

ప్రభాతవార్త - నల్లగొండ

పురుషులతో సమానంగా సమాజ సేవ చేయాలన్నదే లక్ష్యంగా మహిళలు కూడా అన్ని డిపార్టుమెంటులతో పాటు పోలీస్ శాఖలోకి ఈ మధ్య కాలంలో అడుగెడుతున్నారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. మహిళా పోలీస్ అధికారుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని వారి కోసం వైద్య శిబిరాల్లాంటి ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా విషయంలో పటిష్ట చర్యలు చేపట్టాం. ర్యాగింగ్, వేధింపులు, సైబర్ నేరాల విషయంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామంటూ నల్లగొండ జిల్లా సూపరింటెండెంట్ కె. అపూర్వరావు మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభాతవార్తకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ విషయాలు ఆమె మాటల్లోనే....

**ప్రభాతవార్త: ఎస్పి గారూ మీ కుటుంబ నేపథ్యం ఏమిటి? మీ విద్యాభ్యాసం తదితర వివరాలు?**

ఎస్పీ: మాది హైద్రాబాద్. నా విద్యాభ్యాసం అక్కడే జరిగింది. బిటెక్ శ్రీనిధి కళాశాలలో పూర్తి చేశాను. తరువాత టిటిఐ చెన్నై సాఫ్ట్‌వేర్‌గా ఉద్యోగం చేశారు. ఆ తరువాత సివిల్స్ మీద ఆసక్తితో సివిల్స్‌కు ప్రిపేరై సివిల్స్ సాధించాను.

**ప్రభాతవార్త: మీరు ఐపిఎస్ రంగం వైపు ఆసక్తి చూపడానికి కారణం?**

ఎస్పీ: నాకు చిన్నప్పటి నుండి పోలీస్ డిపార్టుమెంట్ అంటే ఇష్టం ఉంది. అందుకే ఆ రంగవ వైపు వెళ్లాను, పోలీస్ డిపార్టుమెంట్ ద్వారా ప్రజలకు సేవ చేసేందుకు మరింత అవకాశం ఉంటుందనే ఆలోచనతో ఈ రంగం వైపు వచ్చాను.

**ప్రభాతవార్త: ఈ మధ్యకాలంలో మహిళలు పోలీస్ డిపార్టుమెంట్ వైపు వెళ్తున్నారు కారణమేమిటి?**

ఎస్పీ: గత కొన్నేళ్లుగా అన్ని రంగాల్లో మహిళలు, పురుషులతో సమానంగా రాణిస్తున్నారు. కొద్ది కాలంగా పోలీస్ డిపార్టుమెంట్‌లో బాగా రాణిస్తున్నారు. పురుషులతో సమానంగా సమాజసేవ చేయాలన్నదే వారి లక్ష్యం.

**ప్రభాతవార్త: మీరు నల్లగొండ జిల్లాకు వచ్చి నెలరోజులయ్యింది. జిల్లాలో పోలీస్ శాఖ విషయంలో ఏమి గమనించారు?**

ఎస్పీ: నల్లగొండ జిల్లా తెలంగాణలో అతి పెద్ద జిల్లా. జిల్లాలో శాంతిభద్రతల విషయంలో పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపడుతుంది.

**ప్రభాతవార్త: జిల్లాలో మహిళా పోలీస్ సిబ్బంది విషయంలో ప్రత్యేక చొరవ చూపిస్తున్నారు. వారి విషయంలో ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?**



ఎస్పీ: మహిళలు ఉద్యోగరీత్యా అనేక ఇబ్బందులు పడుతున్నారు. వారికి కావాల్సిన కనీస వసతుల గురించి ఎల్లవేళలా కృషి చేయాలని ఉంది. అందుకు వారి కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. అందులో భాగంగా ఈ నెల 9న మహిళా పోలీస్ సిబ్బంది కోసం, పురుష సిబ్బంది భార్యల కోసం వైద్య శిబిరం ఏర్పాటు చేశాం.

**ప్రభాతవార్త: నల్లగొండ జిల్లా ద్వారా ఆంధ్రా నుండి మాదక ద్రవ్యాల రవాణా జరుగుతుంది. దీనిపై ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?**

ఎస్పీ: గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టాం. అక్రమ రవాణా చేసే వారిపై నిఘా పెట్టాం. వారిని పట్టుకుంటున్నాం. ముఖ్యంగా జాతీయ రహదారిపై పటిష్ట నిఘా పెట్టి గంజాయి అక్రమ రవాణా చేసే వారిని పట్టుకుంటున్నాం. ఇక్కడికి నేను వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు దాదాపు 500 కెజిల గంజాయిని స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేయడం జరిగి ంది. ఏవరైనా అక్రమంగా గ ంజాయి రవాణా చేస్తే వదిలే ప్రసక్తే లేదు. ఎల్లప్పుడూ పోలీస్ సిబ్బంది నిఘా ఉంటుంది.

**ప్రభాతవార్త: జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో మహిళా ఫిర్యాధుదారుల ఫిర్యాధులు విచారణ మహిళా అధికారులే చేయాల్సి ఉన్నా అలా జరగడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. దీనిని మీరు ఎలా అధిగమిస్తున్నారు?**

ఎస్పీ: ఆ ఆరోపణలు అవాస్తవం. జిల్లాలో ప్రతి మహిళా పోలీస్ స్టేషన్‌లో మహిళా డెస్క్ ఉంది. మహిళల ఫిర్యాధులను స్వీకరిస్తున్నాం. వెంటనే చర్యలు చేపడుతున్నాం. మహిళలు ఎలాంటి సమస్య ఉన్నా ధైర్యంగా తమ సమస్యను వెల్లడించేలా డిపార్టుమెంట్ పనిచేస్తుంది. మహిళా ఫిర్యాధులను సంబంధిత మహిళా అధికారులే విచారిస్తున్నారు. పురుష అధికారులు విచారిస్తున్నారనేది అపోహ మాత్రమే. ఎవరైనా మహిళలకు సమస్య ఉంటే ప్రతి పోలీస్ స్టేషన్ మహిళా సహాయక కేంద్రం ఉన్నది. వారి సమస్యలు చెప్పవచ్చు. మహిళల రక్షణ కొరకు ప్రభుత్వం టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసింది. ప్రతి ఒక్కరూ అర్ధరాత్రి కాల్ చేసినా సిబ్బంది రెస్పాండ్ అవుతున్నారు.

**ప్రభాతవార్త: ఇటీవల హన్మకొండ మెడికల్ స్టూడెంట్ ప్రీతి ఆత్మహత్య తరువాత ర్యాగింగ్ అంశాలు మరలా తెరమీదకు వచ్చాయి. ఈ విషయంలో మీరు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?**

ఎస్పీ: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఇంటర్మీడియెట్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలల్లో ర్యాగింగ్ జరగకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నాం. ఎవరైనా ఆకతాయిలు ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం. విద్యార్థులకు ఈ అంశంపై అవగాహన కల్పిస్తున్నాం.

**ప్రభాతవార్త: జిల్లాలో మహిళల వేధింపులు, సైబర్ నేరాల విషయంలో ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?**

ఎస్పీ: మహిళలను ఎవరైనా వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. వేధింపులకు గురైన మహిళలు వెంటనే పోలీసులను సంప్రదిస్తే వెంటనే చర్యలు చేపడుతున్నాం. ఇందు కోసం షీ టీమ్స్ పటిష్టంగా పనిచేస్తున్నాయి. మహిళలు ధైర్యంగా పోలీసులకు ఫిర్యాధులు చేయాలి. ప్రతి రోజు మా సిబ్బంది ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేసి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇక ఫేస్‌బుక్, వాట్సప్, ట్విట్టర్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా జరిగే సైబర్ నేరాల విషయంలో అవగాహన కార్యక్రమలు నిర్వహిస్తున్నాం.

**ప్రభాతవార్త: ఇప్పటి వరకు ఉన్న మహిళా చట్టాలు ఏ మేరకు ఉపయోగపడుతున్నాయి? ఎలాంటి చట్టాలు రావాలని భావిస్తున్నారు?**

ఎస్పీ: దేశంలో మహిళల రక్షణ కోసం ఉన్న చట్టాలు బలంగానే ఉన్నాయి. ఇటీవల కాలంలో నిర్భయ, ఫోక్సో లాంటి చట్టాలు వచ్చాయి. చట్టాలకనుగుణంగా కేసులు నమోదు చేస్తున్నాం.

**ప్రభాతవార్త: మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని మహిళలకు మీ సందేశమేమిటి?**

ఎస్పీ: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి. ధైర్యంగా ముందడుగు వేయాలి. తమ లక్ష్యాలను సాధించుకోవాలి. జిల్లాలో మహిళలకు నా తరపున మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

# జోరుగా హోళీ సంబరాలు.!

అడ్డగూడూరు ప్రభాతవార్త:



కుల, మతాల కతీతంగా రంగులు పూసుకుంటూ హోళి చిన్నలు, పెద్దలు వరుసలేని కాముడంటూ పాటలు పాడుకుంటూ హోళి రంగులు పులుముకుంటూ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. కల్మషం లేని మనసుతో మస్కబారిన బతుకులకు కొత్త రంగులను జల్లుకుంటూ రంగోలి పండుగ జోరుగా నిర్వహించారు. అడ్డగూడూరు మండలంలోని పలు గ్రామాల్లో కాముని దహనం అనంతరం చిన్నారులు కోలాటాలు, చప్పట్లు, కాముని పాటలతో హోళి సంబరాలు ఒకరిపై ఒకరు రంగులు పూసుకుంటూ హోళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తెలంగాణలో చప్పట్ల పండుగగా కొలిచే హోళిని బాల, బాలికలు కోలాటాలు, చప్పట్ల ఆటలు పది దినాలు ఆడి కామధహానం జరిగిన మరుసటి రోజు హోలీ రంగుల పండుగ జరుపుకుంటారు. తెలుగు నెలల్లో చివరిది పాల్గుణ మాసం, హోళి పర్వదినం ప్రతి సంవత్సరం పాల్గుణ పౌర్ణమి రోజున జరుపుకుంటారు. చతుర్దశి నాడు కాముని దహనం జరిపి మరుసటిరోజు పాల్గుణ పౌర్ణమి రోజు హోళి పండుగను జరుపుకుంటారు. భారతదేశంలోనే కాకుండా నేపాల్, బంగ్లాదేశ్ దేశాల్లో కూడా వైభవంగా జరుపుకుంటారు. వసంతకాలంలో వచ్చే పండుగ కాబట్టి పూర్వం ఈ పండుగను వసంతోత్సవం పేరిట జరుపుకునేవారు. దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగల్లో ఇదీ ఒకటి, ఈ పండుగ సత్య యుగం నుంచి జరుపుకుంటున్నట్లు హిందూ పురాణాలు తెలుపుతున్నాయి. హోళి అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనది అని అర్ధం. పూరాణాల్లో హోళికి చరిత్ర ఉంది, హిరణ్య కశ్యపుని సోదరి హోలిక ప్రహ్లాదుని చంపబోయి తాను దహనమవుతుంది, ఆ రాక్షసి చనిపోయిన రోజును పురస్కరించుకుని హోళి పండుగను నిర్వహిస్తారని కొందరంటారు. ఇంకొందరు ఫాల్గుణ పౌర్ణమి నాడు కాముని పున్నమి పేరిట సంబరాలు జరుపుకుంటారు. సతీవియోగంతో విరాగిలో మారిన పరమేశ్వరుడికి హిమవంతుని కుమార్తెగా జన్మించిన పార్వతితో వివాహం జరిపించాలని దేవతలు నిర్ణయించారు. దీంతో పార్వతీదేవిపై పరమశివుడి దృష్టి నిలిచేలా చేయమని మన్మధుని సాయం తీసుకున్నారు. మన్మధుడు శివుడిపైకి పూల బాణాన్ని ప్రయోగించి, తపోభంగం కలిగించాడు. తపో భంగంతో తీవ్ర ఆగ్రహావేశాలకు లోనైన శివుడు మూడో కన్ను తెరిచి మన్మధున్ని భస్మం చేస్తాడు. అలా కోరికలు దహింపజేసిన రోజు కావడం వల్ల ఆ రోజు కామదహానం పేరుతో మన్మధుడి(కాముడు) బొమ్మను గడ్డితో చేసి తగులబెడతారు. శాస్త్రీయ కారణాల దృష్ట్యా చెప్పుకుంటే వసంత కాలంలో వాతావరణం చలి నుంచి వేడికి మారుతుంది. దీనివల్ల వైరల్ జ్వరం, జలుబు లాంటి వ్యాధులు ప్రబలుతాయి. కాబట్టి కొన్ని ఔషద మొక్కల నుంచి తయారు చేసిన సహజమైన రంగులు కలిపిన, నీటిని చల్లుకోవడం వల్ల ఈ వ్యాధుల వ్యాప్తి తగ్గుతుందనేది ఒక వాదన, కుంకుమ, పసుపు, బిల్వాలను ఉపయోగించి ఆయుర్వేద వైద్యులు ఔషధ వనమూలికలను తయారు చేస్తారు. తడి రంగుల కోసం, మోదుగ పువ్వుల్ని రాత్రంతా మరిగించి అవి పసుపు రంగులోకి మారేంత వరకు ఉంచుతారు. అది ఔషధ లక్షణాలు కలిగి ఉంటుంది. అందుకని సహజమైన రంగు పొడులను చల్లుకోవడం వల్ల ఔషధముగా పనిచేస్తుందని అర్ధం చెప్పుకోవచ్చు.

# ఎలిమినేటి మాధవరెడ్డి వర్ధంతి సందర్భంగా ఘననివాళి

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్ర మాజీ హోం మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి వర్ధంతి సందర్భంగా ఎలిమినేటి యువసేన కన్వీనర్ ముత్యాల మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మాధవరెడ్డి చౌరస్తాలోని ఆయన కాంస్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, జడ్పీటీసీ కోటపుష్పలత మల్లారెడ్డి, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొమిరెడ్డి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ రావుల శేఖర్‌రెడ్డి, డైరెక్టర్ గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ సామల మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పగిళ్ల సుధాకర్‌రెడ్డి, దొడ్డమోని చంద్రం యాదవ్, మహేష్ గౌడ్, నాయకులు నోముల మాధవరెడ్డి, బత్తుల శ్రీశైలం గౌడ్, పర్ని మల్లారెడ్డి, గునిగంటి మల్లేష్ గౌడ్, చీరాల చిన్న నరసింహ, దేవేందర్‌రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సిద్ధగోని లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.